





# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 67 వెల : 4 గురువారం 20 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# అదానీపై కేసులో ట్విస్ట్
## భారత్ సాయం కోరిన అమెరికా

### మోడీ ఏం చేస్తారు?

**అమెరికా** :కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపంలా మారింది కేంద్రంలోని మోడీ సర్కార్ పరిస్థితి. ఇప్పుడు మోడీకి సన్నిహితుడిగా ముద్రపడిన గౌతం అదానీ విషయంలో అమెరికా విచారణ జరుపుతుండడంతో నరేంద్రమోడీ ప్రభుత్వం ఎలా ముందుకెళుతుందన్నది ఆసక్తిగా మారింది.. ట్రంప్ తో సన్నిహిత సంబంధాలున్న మోడీ తన కు అత్యంత ఆప్తుడిగా ముద్రపడ్డ అదానీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడన్నది ఆసక్తి రేపుతోంది.అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) తాజాగా భారత పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ , ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై ఉన్న ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి భారత న్యాయ మంత్రిత్వ శాఖ సహకారాన్ని కోరింది. ఈ ఆరోపణలు ప్రకారం, అదానీ గ్రూప్ అధినేతలు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ (సుమారు ?2,200 కోట్లు) లంచం ఇచ్చి, అదానీ గ్రీన్ ఎనర్జీ ద్వారా విద్యుత్ కొనుగోలు చేయించారని, కంపెనీ యొక్క వ్యతిరేక అవినీతి విధానాల గురించి అమెరికా పెట్టుబడి దారులను తప్పుదారి పట్టించారని పేర్కొంది.ఎస్ఈసీ, న్యూ యార్క్ జిల్లా కోర్టుకు, గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు నోటీసులు అందించేందుకు భారత న్యాయ మంత్రిత్వ శాఖ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపింది, ఎందుకంటే వారు ప్రస్తుతం భారతదేశంలో ఉన్నారు. అమెరికా కస్టడీలో లేరు.



## గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ రచ్చ..
### కేంద్రప్రభుత్వం వర్సెస్ రాష్ట్రప్రభుత్వం!



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణపైన రచ్చ కొనసాగుతుంది. రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తాము ఇచ్చే భూములకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన పరిహారం సరిపోదని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తు న్నారు. ఈ క్రమంలో నింద కేంద్రం పైన వేయా లని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వమే రైతుల విషయంలో సానుకూలంగా లేదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్నట్టు గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ పరిహారం విషయంలో జరుగుతున్న రచ్చ అంతా ఇంతా కాదు. రైతులు నిరసనలు చేస్తూ భూసేకరణను అడ్డుకుంటున్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం తక్కువ పరిహారం నిర్ణయించటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోతున్నారు. అయితే నేషనల్ హైవే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, ఇందుకు కేంద్రం డబ్బులు చెల్లిస్తుంది.రాష్ట్రప్రభుత్వం సరైన ధర నిర్ణయించి కేంద్రానికి పంపాలని రైతులు కోరుతున్నారు. అయితే కేంద్రమే పరిహారం విషయంలో నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్రమే రైతులకు అన్యాయం చేస్తుందని కేంద్రం చెప్తున్న పరిస్థితి ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిహారం విషయంలో కేంద్రంపై అపవాదు వేయడం సమంజసం కాదుతెలంగాణ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని చెప్తున్న రైతాంగానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తమ మద్దతు తెలిపారు.

## ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన
## వైద్యసేవలు అందించాలి
### : హరీష్ రాజు



**జన్నారం:** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలాంటప్పుడే గుర్తింపు ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజు అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఇందనపెల్లిలోని ఉప కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం జాతీయ ఆరోగ్య మిషన్ పీఆర్సీటీ సభ్యులు డాక్టర్ రమణ, శ్రీనివాస్ సందర్శించారు.ఈ సంద ర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను, వ్యా ధుల గూర్చి తీసుకుంటున్న చర్యలు, ఉద్యోగులను,మందుల వివరాలను, రిజిస్టర్లను సక్రమ నిర్వర్తించడం వైద్య సిబ్బంది సమయపాలనను వారు అడిగి తెలుసుకున్నారు.వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, రోగులకు మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రోగుల కోసం రూ.లక్షల ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలాగా గర్భవతులకు సూచనలు చేయాలని ఆయన తెలిపారు.డిజిటల్ మిషన్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలను అందించాలని ఆయన సూచించారు.జాతీయ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ పీఆర్సీటీ డాక్టర్లు ఇక్కడి వైద్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అజ్ఞాత వాసాన్ని వీడనున్న కేసీఆర్..
## త్వరలో అమెరికా టూర్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాస్ పోర్టు రెన్యువల్ చేసు కోవడం వెనుక ఆయన మనవడు హిమాన్షు ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. చాలా కాలంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో ఉంటున్న కేసీఆర్ ను అమెరికా రమ్మంటూ హిమాన్షు కోరడంతో ఆయన తన పాస్ పోర్టు రెన్యువల్ చేసుకోవాల్సివచ్చిందని చెబుతున్నారు. మన వడి కోరిక మేరకు తొలిసారి అమెరికాలో అడుగుపెడుతున్న గులాబీ బాస్.. అక్కడ తెలంగాణకు చెందిన ఎన్ఆర్ఐలతో ప్రత్యే కంగా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నా యంటున్నారు. దాదాపు రెండు నెలలు కేసీ ఆర్ విదేశీ పర్యటన ఉంటుందని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కేసీఆర్ అమెరికా పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి కనిపి స్తోంది. రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి దాదాపు దశాబ్దకాలం అధికారంలో ఉన్న కేసీఆర్ కేవలం రెండు సార్లు మాత్రమే విదేశీ పర్యటనకు వెళ్లారు. సీఎం హోదాలో ఓ సారి సింగాపూర్, మరోసారు చైనాలో కేసీఆర్ పర్యటించారు. ఇక ఇప్పుడు లైఫ్‌లో ఫస్ట్ టైం అమెరికాకు కేసీఆర్ వెళ్లనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు 14 నెలలగా ఫామ్ హౌజ్ కే పరిమితమైన కేసీఆర్.. ఉన్నట్లుండి అమెరికాకు వెళ్లడం పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.తన మనవడి కోరిక కాదనలేక కేసీఆర్ ఫామ్ హౌస్ లో అజ్ఞాత వాసాన్ని వీడుతున్నారని అంటున్నారు. కేటీఆర్ కుమారుడు హిమాన్షు ఉన్నత చదువుల నిమిత్తం ప్రస్తుతం అమెరికాలోనే ఉంటున్నారు. కేసీఆర్‌కు హిమన్షుతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. మరోవైపు అమెరికా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సైతం కేసీఆర్ ను అమెరికాకు అహ్వానించింది. ఈ మధ్యే ఎర్రవెల్లిలో కేసీఆర్ ను కలిసి ఫోరం చైర్మెన్ లక్ష్మణ్ తో కూడిన 15 మంది సభ్యుల బృందం కేసీఆర్ అమెరికా రావాలని కోరారు. దీంతో అజ్ఞాత వాసాన్ని వీడి అమెరికాలో అడుగుపెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారని చెబుతున్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో
## హరీశ్ రావుకు ఊరట

**హైదరాబాద్:**ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, రాధా కిషన్ రావుకు హైకోర్టులో భారీ ఊరట లభిం చింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే విధించింది. పిటి షన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్య లు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చింది.తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిరా ్యదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్ రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరే టర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.




## ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్..
## టికెట్‌పై భారీ డిస్కౌంట్

**హైదరాబాద్:**తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు అదిరిపోయే న్యూస్ చెప్పింది. విజయవాడ రూట్‌లో ప్రయా ణించే వారికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది ఆర్టీసీ యాజమాన్యం. లహరి-నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఏకంగా 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అలాగే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం రాయితీ ఇస్తు న్నట్లు వెల్లడించింది. ఈ డిస్కౌంట్ ఆఫర్‌ను ప్యాసింజర్లు ఉపయోగించుకోవాలని సంస్థ కోరింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం సంస్థ అఫీషియల్ వెబ్‌సైట్ సందర్శించాలని రిక్వెస్ట్ చేసింది.

## వనపర్తి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం
## 4 వేల కోళ్లు మృతి



**వనపర్తి జిల్లా , ఫిబ్రవరి 19:** జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే ఈరోజు ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు. అయితే నాలుగువేల్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు.కోళ్లు చనిపోవడంపై రైతు ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈరోజు ఉదయం నుంచి వరుసగా కోళ్లు చనిపోయాయి.

## మిఠాయిలు పంచితే సస్పెండ్
## చేయరా కేటీఆర్?



**హైదరాబాద్:** ఉద్యోగి తన ఉద్యోగాన్ని చేసుకుంటూ పోతే సరి. వ్యక్తిగత అభిరుచుల్ని ప్రదర్శించటం అంత మంచిది కాదు. అందులోనూ రాజకీయ అంశాలకు సంబంధించి మరింత అప్రమత్తంగా ఉండాలి. ఈ విషయంలో చేసే పొరపాట్లకు భారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా స్కూ ల్లో ప్రిన్సిపల్ మిఠాయిలు పంచటం తప్పా? అని ప్రశ్నిస్తున్నారు మాజీ మంత్రి కేటీఆర్.హైదరాబాద్ మహానగర శివారు పరిధిలోని ఒక పాఠశాలలో ప్రిన్సిపల్.. విద్యార్థులకు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మిఠాయిలు పంచటంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై కేటీఆర్ మండిపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు నాడు స్కూల్లో మిఠాయిలు పంచితే తప్పా? అని ప్రశ్నిస్తున్నారు. 14 ఏళ్ల పాటు అహింసాయుత పోరాటం చేసి.. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి.. తెలంగాణ ఆత్మగౌరవాన్నినిలబెట్టిన కేసీఆర్ పుట్టిన రోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా? అని ప్రశ్నిస్తూ.. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డికి వస్తే మాత్రం స్కూల్లో ఆయనకు పూలు చల్లి.. విద్యార్థుల చేత సెల్యూట్ చేయిస్తారా? అని ప్రశ్నిస్తున్నారు.

### ఈరోజు రాత్రి ఢిల్లీకి సీఎం చంద్రబాబు..
## కీలక నేతలతో భేటీ



**అమరావతి** :ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నేడు రాత్రి ఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు.ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు.

## గ్రూప్-1 బాధితులతో
# బండి సంజయ్ ర్యాలీ

**హైదరాబాద్:** గ్రూప్-1 బాధితులకు మద్దతుగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. నిరుద్యోగులను కలిసేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి నగరంలోని అశోక్ నగర్ లైబ్రరీకి బండి సంజయ్ భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇందులో సంజయ్ తో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇవాళ ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ ను కలిసిన గ్రూప్-1 బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం



జారీ చేసిన ఉత్తర్వుల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని అభ్యర్థులు వాపోయారు. హాస్టల్లలో చదువుకుంటున్న తమను బయటకు లాక్కొచ్చి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. గట్టిగా ప్రశ్నిస్తే... మాపై నక్సల్స్ అని ముద్ర వేసి భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాముడి వనవాసం మాదిరిగా 12 ఏళ్లపాటు పరీక్షల కోసం ఎదురు చూడాల్సి వచ్చిందన్నారు. తెలుగు అకాడమీ సిలబస్ కూడా చదవాల్సిన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోందని వాపోయారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రి కి పోస్టు ద్వారా లేఖలు

**19బి ఫిబ్రవరి న్యూస్ 9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో.. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరగాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గల్లి నుండి ఢిల్లీ దాకా తొలి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరికి న్యాయం చేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే ఉద్యమకారులకు తగిన న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది, ఉద్యమకారుల హామీని ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మరియు హెల్త్ కార్డులు, ఎఫ్ఐఆర్ నమోదైన ప్రతి ఉద్యమకారుడికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం తదితర హామీలను అమలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి కి రామగుండం నియోజకవర్గం నుండి సుమారు 200 పోస్టు కార్డులను గోదావరిఖనిలోని తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్డులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కనుకుంట్ల రమేష్, ఈదునూరి నర్సింగ్, కోరే శంకర్ దాసరి శంకర్, జనగామ స్వామి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో క్షేత్రస్థాయి పర్యటన



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి)**

తిరువూరు నియోజకవర్గంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన లో ఈసిఈ మరియు ఐక్యూఏసి వారి ఆధ్వర్యంలో శ్రీ వాహిని కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రయోగ శాలలను దర్శించి ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మరియు ఎలక్ట్రానిక్ మిషన్స్ నేర్చుకోవడం వల్ల టెక్నాలజీ ఏవిధంగా ఉపయోగ పడుతుంది,అభివృద్ధి చెందుతుందో అధ్యాపకులచే విపులంగా విశదీకరించటం జరిగిందని అన్నారు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సాంకేతికతను ఎలా పెంపొందించుకోవాలి అనేదానికి ఏ క్షేత్రస్థాయి పర్యటన ఉపయోగపడుతుందని అలాంటి అవకాశాన్ని కల్పించిన వాహిని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ నాగేంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ డీన్ ఆఫ్ అకాడమిక్స్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్ శ్రీదేవి, కళాశాల అధ్యాపకులు, అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎన్టిపిసి అధికారులను గుప్పెట్లో పెట్టుకొని అక్రమ బూడిద దందా నిర్వహిస్తున్న ఆంధ్ర ఇటుకబట్టి యాజమాన్లు

**19ఫిబ్రవరిబి న్యూస్ 9గోదావరిఖని రిపోర్టర్**

ఎన్ టి పి సి నుండి వచ్చే అటువంటి బూడిదను ఉచితంగా రవాణా చేయవలసి ఉండగా కొంతమంది ఆంధ్ర ప్రాంతానికి చెంద న వారుఈ ప్రాంతంలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వ్యక్తులు ఒక టీం గా ఏర్పడి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి చిన్నాచితక ఇటుకబట్టిల ను నడిపించొద్దన్న దుర్మార్గపు ఆలోచనతో ఎన్టిపిసి అధికారులతో కుమ్మక్కై డబ్బు రాజకీయ పలుకుబడితో అన్ని ఇటుక బట్టీలకు ఉచితంగా ఎన్టిపిసి యాజమాన్యం బూడిదను సరఫరా చేయవలసి ఉండగా కేవలం కొన్ని ఇటుకబట్టిలు ఆంధ్రవాళ్లకు సంబంధించిన కుటుంబ సభ్యులకు వాళ్ళ సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే వచ్చేలా ఒక పథకం రూపొందించి ఉచితంగా చిన్నాచితక బట్టిలకు రాకుండా చేసి ఇటుకబట్టి యాజమాన్యాలను ఆర్థిక దోపిడి గురి చేస్తూ చివరకు బట్టిలకు




మట్టి కూడా తామే సప్లై చేస్తామని హెచ్చరిస్తున్న సందర్భాలు కలవు హుకుం జారి చేయడమైనది జరుగుతున్న విషయాలన్నిటిపై ఎన్టిపిసి అధికారులకు పెద్దపల్లి జిల్లాలోని ఇద్దరు శాసనసభ్యులకు తమ గోడు వెళ్ళబోసుకుందామని ప్రయత్నాలు మొదలు పెట్టగావారు ఇరువురు శాసనసభ్యులకు దగ్గర అనుచరులుగా ఉండడం గమనార్ధం దీంతో విధి లేని పరిస్థితుల్లో బట్టి యజమానులు మూకుమ్మడిగా రాష్ట్ర మంత్రి దగ్గరికి మరియు చీఫ్ సెక్రటరీ దగ్గరకు వెళ్లి తమ గోడు వెళ్ళబోసు కోవడానికి సిద్ధమవుతున్నారు వీరి వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని గ్రామ ప్రజలు మాకు నింపండి మా జీవితాలను కాలుష్యం కొరల నుండి కాపాడండి శ్వాసకోశ వ్యాధుల నుండి కాపాడండి ఆ గ్రామ ప్రజలున్నాచితక ఇటుక బట్టి యాజమాన్యాలు అనుకుంటున్నారు

# ల్యాబరేటరీస్ అండ్ డయాగ్నోసిక్ సెంటర్ల నూతన కమిటీ



**విస్సన్నపేట మండలంలో ఎన్నిక ఏకగ్రీవ .**

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**

ఈ రోజు విస్సన్నపేట మండలం ల్యాబరేటరీస్ అండ్ డయాగ్నోసిక్ సెంటర్ల నూతన కార్యవర్గం తీర్మానాన్ని మండల పరిధిలోని సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి మండల అధ్యక్షుడిగా ప్రశాంత్ ల్యాబ్ అధినేత ప్రసాదును, ఉపాధ్యక్షులుగా అమ్మా ల్యాబ్ అధినేత మల్లయ్య స్వామి కి,కార్యదర్శిగా అపోలో ల్యాబ్ దార్ల వినోద్ ను, ట్రెజరర్ గా రాజు ల్యాబ్ రాజు లను ఏకగ్రీవ ఎన్నుకోవటం జరిగింది,ఈ కమిటీ ద్వారా మండల చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు గత ఎన్నో ఏళ్లుగా సేవా దృక్పథంతో కొద్ది మాత్రం ఫీజులతో వివిధ రక్త పరీక్షలు అధునాతన పరికరాల ద్వారా ప్రజలకు అందుబాటుగా చేరువైన రీతిలో నిర్వహిస్తూ పేదవారికి అతి తక్కువ ధరలో సేవలు అందిస్తూ చక్కని సహాయ సహకారాతో ఐక్యటగా ఒక్క తాటిపై నడుచుంటూ ఉన్నత భావాలు కలిగి చేస్తున్న కార్యక్రమాలు చాలానే అని చెప్పాలి,వృత్తి ధర్మం పాటిస్తూ మానవతా విలువలతో చుట్టుప్రక్కల గ్రామాలలోనీ ప్రజానీకం యొక్క మన్ననలు పొందుతూ ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరించే ఈ సభ్యులకు వారి వ్యాపారంలో మంచి భవిష్యత్తు తో పాటు అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్ యువ నాయకుడు నెలకంటి రాము పట్టం కట్టిన ఆర్ఎఫ్ సి ఎల్ కార్మికులు

**19 బిఫిబ్రవరి న్యూస్ 9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**

బుధవారం రోజున దుర్గా నగర్ లక్ష్మీప్రసన్న గార్డెన్ లో ఉదయం 10:00 గంటలకు రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్ లిమిటెడ్ ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఏకగ్రీవంగా 250 సంతకాలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ని ఎన్నుకోగా అధ్యక్షునిగా నెలికంటి రాముని ఎన్నుకోవడం జరిగింది రాము మాట్లాడుతూ గతంలో కార్మికుల వద్ద నుండి ఉద్యోగాలు పెట్టిస్తామని వేల రూపాయలు తీసుకున్న ఒక్కొక్కడిని వదిలిపెట్టబోమని వడ్డీతో సహా కట్టిస్తామని కార్మిక పక్షాన ఉండి నిరంతరం వారు శ్రేయస్ కొరకు నిత్యం పాటుపడతామని తెలియజేసినారు మిగతా కమిటీని ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికుల సెక్షన్ వైజ్ గా మరియు గ్రామాల కార్పొరేషన్ సంబంధించి తాజా మాజీ ప్రజా ప్రతినిధుల ఎలకలపల్లి మాజీ సర్పంచ్ చిట్టి పోయిన రాజకుమార్ మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ బోర్ల శ్రీను కన్నూరు శంకర్ దబ్బేట మల్లేష్ ఎరుకల అంజి రమేష్ రెడ్డి ధాతు శ్రీను దూస రాజేష్ జనగామ శ్రీనాథ్ డి సందీప్ పన్నాల శ్రీను లతో పాటు పూర్తి కమిటీని ఎమ్మెల్యే సమక్షంలో నియమించడం జరుగుతుంది



# భూపాలపల్లిలో దారుణ హత్య.



**జయశంకర్ భూపాలపల్లి (చిట్యాల), న్యూస్ 9:**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి 15వ వార్డు కౌన్సిలర్ భర్త నాగ వెల్లి రాజలింగమూర్తి దారుణ హత్యకు గుర య్యారు. గుర్తు తెలియని వ్యక్తులు పట్టణంలోని రెడ్డి కాలనీలో అదును చూసి కత్తులతో విచక్షణా రహితంగా పొడవడంతో రాజలింగ మూర్తి కుప్పకూలిపోయాడు. కొద్దిసేపు మృత్యువుతో పోరాడి తనువు చాలించాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గెరిల్లా యుద్ధతంత్రాలతో మొఘల్ల పై ఛత్రపతి శివాజీ విజయం సాధించాడు

ఛత్రపతి శివాజీ వ్యూహాలు క్రీడల్లో ప్రదర్శించండి విజయం వైపు అడుగులు వేయండిక్రీడా స్ఫూర్తి" జీవిత పాఠాలు నేర్పిస్తుందినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి"బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని, కొందుర్గ్ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఓపెన్ టూ ఆల్ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారుమరియు ఛత్రపతి శివాజీ యూత్ అద్యక్షులు యాదగిరి ,యాదయ్య, కృష్ణా రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్,పురుషోత్తం రెడ్డి, మోడ్స్ కిరణ్ తదితరులు పాల్గొన్నారునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి క్రీడా కారులను ఉద్దేశించి మాట్లాడుతూ మొఘల్ల పైన ఛత్రపతి శివాజీ గెరిల్లా యుద్ధతంత్రాలతో తనదైన వ్యూహాలతో ఎలా విజయం సాదించాడో అలాగే క్రీడల్లో కూడా క్రీడాకారులు ఛత్రపతి శివాజీ నీ అనుసరించాలనిక్రీడా స్ఫూర్తి జీవిత పాఠాలు నేర్పిస్తుంది అని,మానసికంగా శారీకంగాను క్రీడలు మనిషికి ఆరోగ్యాన్ని ఇస్తూ ఒడిదుడుకులను ఎలా అదికమించాలో నేర్పించుందనిక్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారుక్రీడలకు మారుపేరు కొందుర్గ్ మండలమని ఇక్కడ ప్రతి సంవత్సరం ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యులను కొనియాడారుఛత్రపతి శివజీ మహారాజ్ స్ఫూర్తి తో క్రీడాకారులు,క్రీడలు ప్రదర్శించాలని, క్రీడలతో పాటు బాధ్యతలను దేశభక్తిని అలవర్చుకోనీ విజయం వైపు అడుగులు వేయాలని



# కొత్తగా 120 ప్రాంతాలకు విమాన సౌకర్యం!

**న్యూస్ 9 గుంటూరు:లి**

వచ్చే నాలుగున్నరేళ్లలో దేశంలో కొత్తగా 120 ప్రాంతాలకు విమాన సౌకర్యం కల్పి ంచబోతున్నామని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్నాయుడు తెలిపారు. విమానాశ్రయాల నిర్మాణం, సీప్లేన్, హెలికాప్టర్లు.. ఇలా ఏదో ఒక రూపంలో కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. మంగళవారం గుంటూరులో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ (2025-26)పై ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో ఆయన మాట్లాడారు.



## నరసరావుపేటలో లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ కమిటి ఆధ్వర్యంలో దుకాణాలపై మెరుపు దాడులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా, నరస రావుపేట లీగల్ మెట్రాలజీ అధికారులు మరియు పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. స్థానిక మల్లమ్మ సెంటర్ లోని దుకాణాలలో ప్యాకెడ్ కమెడిటీస్ యాక్ట్ ప్రకారం ముద్రలు సక్రమంగా వున్నది లేనిది, తయారీ తేదీ, గడువు మరియు ముగియు తేదీ, తయారీదారుని పూర్తి చిరునామా, కస్టమర్ కేర్ నంబర్, ఎం.ఆర్.పి. మొదలగునవి సక్రమంగా ముంద్రించినది లేనిది తనిఖీ చేశారు. షాపులో ఉన్న బస్తాల బరువు బస్తాపై ముద్రించి వున్న బరువుతో సరిపోతుందో లేదో తనిఖీ చేశారు. తూనికలలో తేడా వున్న షాపులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మీడియతో మాట్లాడుతూ ప్రజలు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర సివిల్ సప్లయస్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో తనికీలు నిర్వహించి నిబంధనలు పాటించని కంపెనీలపై మరియు షాపులపై కేసులు రాయించడం జరిగిందని, అందులో భాగంగా నరసరావుపేట పట్టణంలో తనిఖీలు నిర్వహించామని, త్వరలో ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలసి అన్ని హొటల్స్ మరియు రెస్టారెంటులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో కూడా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా ఇన్స్పెక్టర్ డి.శివశంకర్, పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం సభ్యుడు నాగెండ్ల వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నార.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు



**ఘట్కేసర్ 19 ఫిబ్రవరి (న్యూస్ 9) ప్రతినిధి:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొగల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన వీరశౌర్య పరాక్రమ వంతుడు హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహరాజ్ 395 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఘట్కేసర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హైందవ సామ్రాజ్య స్థాపన లక్ష్యంగా ధర్మ ధ్వజమే దైవ ధ్వజంగా భరత మాత దాస్య శృంఖలాలు ఛేదించుటకు అహర్నిశలు పరిశ్రమించిన పావన చరిత్ర భరతజాతి సగర్వంగా చెప్పుకునే హైందవ ధీరుడు భారత వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ మొగల్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టి హిందూ ధర్మాన్ని కాపాడిన వీరుడిగా పేరుగాంచారని ఆయన కొనియడారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నానావత్ తరుణ్ నాయక్, తేజావత్ కమల్ నాయక్, బాణావత్ ప్రసాద్ నాయక్, కార్తీక్ నాయక్, వినోద్ నాయక్, మూడవది రితేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కన్నా



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తెనపల్లి రూరల్ మండలం కోమెరపూడి మరియు లక్కరాజు గార్లపాడు జడ్పి హైస్కూల్ టీచర్లతో సమావేశమైన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ మరియు పరిశీలకులు సుబ్బారెడ్డి , తాతా జయప్రకాశ్ నారాయణ ,వేములకొండ శ్రీనివాస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్న శాసన సభ్యులు కన్నా ఉపాధ్యాయులు ప్రతిభావంతులు మేధావులు అందరుకూడా జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతోటి గెలిపించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయుల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరిన శాసన సభ్యులు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తామని హామీ ఇచ్చిన కన్నా ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఈ నెల 27న ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావేత్త, మాజీ మంత్రి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు మాచర్ల పట్టణంలో ప్రచారం నిర్వహించి 1వ అంకె కే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్యావేత్తలను అభ్యర్థించారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రచారం చేశారు

# వంగ మహేందర్ రెడ్డిగోడ గడియారాలకుఓట్లు రాలవు

**ఆయన టీచర్ జాబ్ వద్దనుకోని రియల్టర్ అయిండు ఉపాధ్యాయ వృత్తే వద్దనుకున్న ఆయన.. టీచర్ల ఓట్లు అడుగతడు?రియలెస్టేట్ బ్రోకర్ ప్రలోభాలకు టీచర్లు తలొగ్గుతారా?పీఆర్టీయూ నాయకత్వం అవినీతిలో కూరుకుపోయిందివంగ మహేందర్ రెడ్డిపై సంచలన కామెంట్స్ చేసిన రఘోత్తం రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్సీ ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూ**

**హైదరాబాద్:** కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి పంచే గోడ గడియారాలకు టీచర్ల ఓట్లు రాలవని, ఉపాధ్యాయుల విలువలను తగ్గిస్తున్న ఆయనకు ఎవరూ ఓటు వేసే ప్రసక్తి లేదని తాజా మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. పీఆర్టీయూ నాయకత్వం మొత్తం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ సంఘ నాయకులను టీచర్లు ఎవరూ నమ్మడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు తాజాగా ఆయన ఓ యూట్యూబ్ చానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ వైరల్ గా మారింది. ఇంటర్వ్యూలోని ప్రధాన అంశాలు.. ఆయన మాటల్లోనే. 'పీఆర్టీయూలో అక్రమ మార్గంలో సంఘ అధ్యక్షుడిగా అయిన ఓ వ్యక్తి వల్ల పీఆర్టీయూ వరుస ఓటములపాలవుతున్నది. ఆ అధ్యక్షుడి తీరు వల్ల ఆరు సంవత్సరాల క్రితం వరంగల్ స్థానం టీచర్స్ ఎమ్మెల్సీలో మేము ఓడిపోవాల్సి వచ్చింది. అంతేకాదు రెండేండ్ల కింద మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం కూడా అతనే. వాళ్లు ఓడిపోయినప్పుడు మాకు అర్థం కాలేదు.కానీ ఇప్పుడు ఒక్కొక్క విషయాలు బయటపడుతున్నాయి. మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. సంఘానికి సంబంధించిన స్థలాన్ని రూ.10 కోట్లకు అమ్ముకున్నాడని, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చేందుకు రూ.15 కోట్లు తీసుకున్నడని, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోస్టు ఖాళీ అయినప్పుడు నియమించేందుకు రూ.50 లక్షలు తీసుకున్నాడని ఇలా అనేక అక్రమాలకు పాల్పడ్డట్టుగా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన కూడా ఇప్పుడు నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ బరిలో ఉన్నారు. నల్గొండ ఖమ్మం వరంగల్ స్థానం నుంచి టీచర్స్ ఎన్నికల బరిలో ఉన్న పీఆర్టీయూ అధ్యక్షుడు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి దగ్గర రూ.15 కోట్లు తీసుకొని ఆయనకు పీఆర్టీయూ మ్యాండేట్ ఇచ్చాడు. ఆ వచ్చిన డబ్బులతో ఆయన నల్గొండ స్థానం నుంచి పోటీ చేస్తున్నాడు. నేను పీఆర్టీయూ భవనానికి రెండెకరాల స్థలం ఇస్తా.. పెద్ద బిల్డింగ్ కడతానని వంగ మహేందర్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడు. నేను సిద్దిపేట జిల్లా పీర్టీయూ మిత్రులను అడుగుతున్నది ఒక్కటే.. ఆ స్థలమేదో ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయనను అడగండి. బిల్డింగ్ తర్వాత కట్టుకోవచ్చు.టీచర్ ను తక్కువ చేసి.. రియలేస్టేట్ వ్యాపారం చేసి డబ్బు సంపాదించిన వంగ మహేందర్ రెడ్డి సిగ్గుపడాలి. ఉపాధ్యాయుడు అంటే తెల్వది. సమస్య అంటే తెల్వది.. సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియదు. ఉపాధ్యాయ వృత్తిలో సరిగా విధులు నిర్వర్తించడం లేదనే ఫిర్యాదు వచ్చినప్పుడు వంగ మహేందర్ రెడ్డి టీచర్ జాబ్ కు రాజీనామా చేశారు. ఆయన సమస్యను ఆయన పరిష్కరించుకోలేని వంగ మహేందర్ రెడ్డి.. "నేను ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా" అని పెద్ద పెద్ద మాటలు చెప్తుంటే.. బాధనిపిస్తున్నది. వంగ మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెల్వడం కోసం బడి బడి తిరిగి200 రూపాయల గోడ గడియారం మా సార్లకు ఇస్తున్నడు. ఆబిడ్స్ రమేశ్ కంపెనీలో 6 వేల గడియారాలు కొన్నాడట. మా టీచర్లను ఆయన ఎట్లా ఊహిస్తున్నడో అర్థం కావడం లేదు. కానీ మా టీచర్లు సమాజ భవిష్యత్ దశ దిశను నిర్ణయించేటోళ్లు. ఇలాంటి రియల్టర్లను నమ్మరు. రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మండలిలో ఉపాధ్యాయులకు అవకాశం కల్పిస్తే.. వంగ మహేందర్ రెడ్డి లాంటి రియల్టర్లు ఉపాధ్యాయ వ్యవస్థలోకి వచ్చి టీచర్ల విలువ తగ్గిస్తున్నారు. సంఘం కోసం, టీచర్ల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తులను కాదని, కోట్లు పెట్టి టికెట్ కొనుక్కొని ఎన్నికల్లో నిలబడితే.. టీచర్ల విలువ పెరుగుతదా? తగ్గుతదా?' వంగ మహేందర్ రెడ్డి తాను వీఎమ్మార్ ఫౌండేషన్ ద్వారా వెయ్యి స్కూళ్లకు సాయం చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఇందులో వాస్తవం ఏమిటంటే.. పీఆర్టీయూ నుంచి వంగ మహేందర్ రెడ్డికి టికెట్ రాకముందే.. బడి బడి తిరిగి 210 రూపాయలకొక గోడ గడియారం పంచిండు. ఆయన గోడ గడియారం షాపులో ఉన్నప్పుడే నాకు సమాచారం వచ్చింది. టికెట్ రాకముందు 500 గడియారాలు కొన్నాడు. టికెట్ వచ్చాక 6 వేల గడియారాలు తీసుకున్నడు. ఇలా గోడ గడియారాలు పంచితే టీచర్ల ఓట్లు పడ్తాయా?' వంగ మహేందర్ రెడ్డికి నిజంగా ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం ఉండి ఉంటే.. పేద పిల్లలకు విద్యనందించాలనే గొప్ప ఆశయం ఉండి ఉంటే ఆయన ఉపాధ్యాయ వృత్తిని కాదనుకొని డబ్బుల కోసం రియలెస్టేట్ లోకి పోయేవాడు కాదు. బాధనిపిస్తున్నది. వంగ మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీఉపాధ్యాయ వృత్తిపై, టీచర్ల సమస్యలపై అప్పుడు లేని ప్రేమ ఇప్పుడు ఎలా వస్తుంది? రియలెస్ట్ లో డబ్బులు సంపాదించాలని, వీఎంఆర్, బీఎంఆర్ కాలేజీలను బాగు చేసుకోవాలని టీచర్ వృత్తికి రాజీనామా చేశాడే కానీ.. ఆయనకు ఉపాధ్యాయ వృత్తి అంటే తెల్వదు. పేద విద్యార్థుల కన్ సర్న్ తెల్వది. వాళ్ల కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న పాపాన పోయిన వ్యక్తి కాదు. ఓటుకు రూ. 5 వేలు ఇస్తా, రూ.10 వేలు ఇస్తానని వంగ మహేందర్ రెడ్డి చెప్పుకుంటున్నడు. ఎన్నికల అఫిడవిట్ లో 1.19 కోట్ల మాత్రమే తన ఆదాయం అని ఎలా చెప్తాడు? ఆయన ఎవరిని మోసం చేస్తున్నడు? 30 వేల మందికి ఆయన రూ.10 వేల చొప్పున ఎలా ఇవ్వగలడు? ఎక్కడిది? ఉపాధ్యాయులంతా ఆలోచించి సరైన వ్యక్తి ఓటు వేస్తారు

# సేవా కార్యక్రమాలతో శ్రీ సీతారామ సేవా సమితి ఆవిర్భావ వేడుకలు లిగోలివాడ చంద్రకళ అధ్యక్షురాలు

**- క్యాన్సర్ బాధితురాలికి సభ్యుల చేయూత**
**- రూ.5వేలు ఆర్థిక సహాయం**
**- బాధిత మహిళను ఆదుకోవాలని పిలుపు**
**- మరో పేద కుటుంబానికి రూ.2,000 ఆర్థిక సహాయం**

**19బిఫిబ్రవరి న్యూస్ 9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**
శ్రీ సీతారామ సేవా సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం సభ్యులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. పాపం గూడూరి సుశీల దేవి. ఒక సాధారణ మహిళ. భర్త ఫోటో శ్యామ్ సుందర్ గ్రాఫర్. వారి సంపాదన అంతంత మాత్రమే. ఈ మధ్యతరగతి కుటుంబాన్ని ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు.. మరో వైపు అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. సుశీల దేవి కొంత కాలంగా పెద్దపేగు క్యాన్సర్, గాల్ బ్లాడర్ లో స్టోన్స్, ఎర్నియా, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతోంది. పరిస్థితి విషమంగా ఉండడంతో గత 15 రోజులుగా గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, తన అనారోగ్య సమస్యలపై ఆందోళన చెందుతున్న సుశీల దేవి కంటిమీద కునుకులేకుండా తల్లడిల్లుతోంది. బాధితురాలి దీనస్థితికి చలించిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు.. బాధిత మహిళ దీనస్థితి తెలుసుకున్న ఎన్టీపీసీ లోని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ చలించిపోయారు. తోటి గ్రూప్ సభ్యుల సహకారంతో బుధవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుశీల దేవిని కలుసుకొని పరామర్శించారు. మానసిక ధైర్యం కల్పించి, రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత మహిళను ఆదుకోవడానికి మనవతావాదులు ముందుకు రావాలని చంద్రకళ పిలుపునిచ్చారు. మరో పేదింటి కుటుంబానికి తక్షణ సాయంసుల్తానాబాద్ లోని పూసాల గ్రామానికి చెందిన నిరుపేద అనవేన కనకమ్మ దశదిన కార్యక్రమం కోసం ఆమె భర్త పోచాలుకు రూ.2,000 ఆర్థిక సహాయం కూడా అందజేసారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో శ్రీ సీతరామ సేవ సమితి కమిటీ సభ్యులు ఉస్తేమ్ లక్ష్మినారాయణ, కంకణాల కరుణాకర్



తోపాటు ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, కంది సుజాత, జనగాం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే పై కన్నెర్ర చేసిన కౌశిక హరి బిఆర్ఎస్ నాయకుడు

**19బిబిఫిబ్రవరిబి న్యూస్9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి ప్రెస్ మీట్.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశికహరి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతుందని మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానో లేదో అనే భయంతో ఇష్టానుసారంగా బూడిద మట్టి అమ్ముకుంటూ ధనార్జనే దేయంగా పాలన సాగిస్తున్నాడని కొంతమంది అధికారులను ముందు పెట్టి తన అనుచర వర్గంతో పాలన సాగిస్తున్నారని దీన్ని చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని దాదాపు స్థానికంగా 1500 లారీలు ఉన్నా కూడా స్థానికులకు అవకాశం ఇవ్వకుండా ఎక్కడినుండో లారీలను తెప్పించి అవి ఎక్కడికి వెళుతున్నాయి ఎవరి ఆధీనంలో నడుస్తున్నాయి తెలవకుండా ఇక్కడ లారీ యజమానులకు గాని లారీ డ్రైవర్లకు గాని అవకాశం ఇవ్వరు అలాగే మున్సిపల్ కార్పొరేషన్ లో స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వరు రామగుండం నియోజకవర్గం లో ఎంతోమంది భూనిర్వాస్తులు ఉండగా వారెవ్వరికీ ఉపాధి అవకాశాలు కల్పించరు.కేవలం నీ అనుచర వర్గం బతుకుతే చాలు అనుకుంటే నీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నోట్లో మట్టి కొడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని రామగుండం నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు మీపై నమ్మకంతో 90 వేల ఓట్లు వేసి గెలిపించారు అందులో ఎంత మందికి మీరు ఉపాధి అవకాశాలు కల్పించారని బిఆర్ఎస్ పార్టీ పక్షాన మిమ్మల్ని ప్రశ్నిస్తున్నామని ఆర్ ఎఫ్ సి ఎల్ ఎరువుల కర్మాగారం కార్మికులకు న్యాయం చేస్తానని ఎలక్షన్ల ముందు ప్రగల్భాలు పలికి అందులో ఎంతమందికి న్యాయం చేశారని అడుగుతున్నామన్నారు. మీ ఇష్టానుసారంగా వ్యాపార దుకాణాలను కూల్చివేస్తూ దుకాణాలలో పనిచేసే కార్మికులకు యజమానులకు నష్టం కలిగే విధంగా కూల్చివేస్తాలు చేస్తున్నారని



ఇది పెళ్లిళ్ల సీజన్ కావడంతో కస్టమర్ల కోసం దుకాణ యజమానులు ఎదురుచూస్తూ ఉంటే మీకు ఇప్పుడు సమయం సందర్భం లేకుండా మీ పైశాచిక ఆనందం కోసం కూల్చి వేస్తున్నారని ఈ కూల్చివేయడం వల్ల కొనుగోలుదారులు కూడా వేరే దూర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేసే ఇబ్బందులు పడుతున్నారని వీటన్నిటికీ మీరు సమాధానం చెప్పకపోతే రాబోయే రోజుల్లో ఏ ప్రజలైతే మీపై నమ్మకంతో ఓటు వేశారో ఆ ప్రజలే మీ పై తిరగబడే రోజు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుంచుకోవాలని కౌశిక హరి కన్నెర్ర చేసి హెచ్చరించారు.
రామగుండం నియోజకవర్గంలో కేంద్ర సంస్థలైనటువంటి ఆర్ఎఫ్ సి ఎల్, ఎన్ టి పి సి సంస్థలలో జరుగుతున్న అవినీతికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ తో ఏమైనా కుమ్మక్కు అయ్యారా అని బిఆర్ఎస్ నాయకులు కార్మిక సంఘాల నేత కౌశిక హరి ప్రశ్నించారు.ఈ ప్రెస్ మీట్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదాసు రామ్మూర్తి మాజీ కార్పొరేటర్ బక్కి రాజకుమారి కిషన్ టీబీజీకేఎస్ నాయకులు జోసఫ్ , పాలకుర్తి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సర్వర్ పాష, నాయకులు రాంబాబు, మారం వెంకటేష్, జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తోట హరీష్ గౌడ్ , మున్న, బిఆర్ఎస్ నాయకురాలు సమ్మెట స్వప్న , ఉప్పు కుమార్, కొండ్ర వెంకటేష్, గంగా ప్రసాద్, సడవేని రాజు, గడపురాం కళ్యాణ్, మేకల శ్రీనివాస్, సిద్దేశ్వర, కందుకూరి రాజు, కృష్ణ, జరూపుల శ్రీనివాస్, సంతోష్, రాహుల్, నరేష్, అనీల్, రణధీర్, రావుల శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చత్రపతి శివాజీ మహారాజ్ కు ఘనంగా జయంతి వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. చత్రపతి శివాజీ పటానికి పూలదండలు వేసి స్వీట్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు శెట్టి హనుమంతరావు, రాష్ట్ర ఆర్య వైశ్య సంఘ నాయకులు భవిరిశెట్టి రామారావు, బిజెపి జిల్లా నాయకులు పువ్వాడ శ్రీనివాసరావు, ఖజ ఆంజనేయులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కొంగర లక్ష్మీనారాయణ, లింగాల శ్రీనివాసరావు,ఆర్య సంఘం మండల అధ్యక్షులు ఎస్వీఆర్ కృష్ణ, మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు, విశ్వహింద పరిషత్ సభ్యులు గణితి అమరయ్య, కటకం అనిల్ కుమార్, సాగి వెంకయ్య, కొల్లిపర సుబ్బారావు, తోట రంగారావు, బొంకూరి రఘునందన్, బిజెపి మండల నాయకులు వేద వెంకట కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి లో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు చేసిన విద్యాశాఖ అధికారి చంద్రకళ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ అన్నారు. కారంపూడి మండలంలోని స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూలను బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ఫ్రీ ఫైనల్ ఎగ్జామ్ ను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పదో తరగతి విద్యార్థుల కోసం.. ప్రత్యేక చొరవ తీసుకొని మెటీరియల్ కూడా తయారుచేసి... ఇప్పటికే విద్యార్థులకు కూడా



అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అన్ని విధాలుగాన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.

# కారంపూడి మండలంలోని అంగన్వాడీ సిబ్బందికి జ్ఞాన జ్యోతి శిక్షణ



**ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు శిక్షణ**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండలంలోని అంగన్వాడి సిబ్బందికి జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం ఈనెల 18 నుంచి 25వ తారీకు వరకు జరుగుతుంది. ఈ శిక్షణలో అంగన్వాడీ సిబ్బందికి పోషకాహారం లోపం లేకుండా చూడటం, పిల్లలను మెరుగుపరచడం ఎలా అని స్కూలుకి అలవాటు చేయడం, తల్లి దండ్రులకి ఆవాహన గురించి తెలపటం, చిన్న పిల్లలకి పేపర్లతోటి ఆట పరికరాలు చేయడం గురించి నేర్పటం, బాలింతలకు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో చెప్పటం, అంగన్వాడికి సంబంధించిన ఈవెంట్లు మొత్తం గురించి అవగాహన చేయడం, చిన్న పిల్లలకు చదువు ఎలా చెప్పాలో ఈ శిక్షణా కార్యక్రమంలో తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, ప్రైమరీ స్కూల్ ఇద్దరు టీచర్లు, అంగన్వాడి సూపర్వైజర్ ఉమాదేవి, అంగన్వాడీ టీచర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ వక్ఫ్ బోర్డు సీఈ వోగా మహ్మద్ అలీ




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవోగా మహ్మద్ అలీకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన డిప్యూటీ కార్యదర్శి హోదాలో పనిచేస్తున్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మహ్మద్ అలీ వకో బోర్డు సీఈవోగా కొనసాగుతారని పేర్కొ

# శివాజీ పోరాటం వల్లే భారత్ లో హిందుత్వ బతికుంది

**పెద్ద రేవల్లి**
-ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఎంపీ. డికె.అరుణ
-జడ్చర్ల నియోజకవర్గం పెద్దరెవల్లిలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు
-వేడుకల్లో భాగంగా ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి తో కలిసి మరాఠా మహారాజ్ శివాజీ విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించిన ఎంపి. డికె.అరుణ
-శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ.డికె అరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- జై భవాని.. వీర శివాజీ నినాదాలతో హోరెత్తిన పెద్దరెవల్లి పుర వీధులుఆయనే లేకుంటే..
- ఈ దేశంలో హిందూ ధర్మం జీవించి ఉందంటే శివాజీ లాంటి వీరుడు ఉండబట్టే..
- హిందు సామ్రాజ్య స్థాపన కోసం శౌర్యంతో పోరాడిన వీరుడు
- మరాఠా వీరుడు యువకులకు స్ఫూర్తి
- ఆరోజు మరాఠా వీరుడు అన్య మత రాజులను అడ్డుకోకుంటే.. ఈరోజు మనం ఇలా ఉండక పోదుమేమో
-భావితరాలకోసం.. ఆరోజు శివాజీ పోరాటం వల్లే హిందువులుగా జీవిస్తున్నాం
- ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. మతం మారను వీరుడు
- ఆవిరోచిత పోరాటం, హిందుత్వాన్ని కాపడటం కోసం శివాజీ చేసిన కృషి గురించి యువత తెలుసుకోవాలి
- ఆయన చరిత చదివిన వారు శివాజీని అభిమా అభిమించకుండా ఉండలేదు
- శివాజీ స్ఫూర్తి తో హిందూ ధర్మ సంస్థాపన యువత ముందుకు రావాలి
- విగ్రహ ఏర్పాటుకు ఆహ్వానించిన గ్రామ యువకులకు అభినందనలు
- ఈ స్ఫూర్తి అన్ని గ్రామాల యువకులకు నింపాలి ప్రజా సేవే నిలబెడుతుంది
-మనం చేసే మంచి పనులు, ప్రజా సేవే చరిత్రలో మిగిలి పోతుంది
- అదే అన్నింటికీ నిలిచి పోతుంది
- ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి వచ్చాను
- ఆ నాటి నుంచి నేను మా ఇరు కుటుంబాలు మొత్తం ప్రజా సేవలోనే ఉన్నాము
- నేను మా భర్త, మా తండ్రి, మా మామ.. ఇలా మా కుటుంబం అంతా.. కొన్నేళ్లుగా ప్రజా సేవలో కొనసాగుతున్నాము అభివృద్దే లక్ష్యం
- మా జిల్లా, నియోజకవర్గాల అభివృద్దే ఎంపీగా , ఎమ్మెల్యేగా మా లక్ష్యం



- అందుకోసం అవసరమైన నిధులను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకొస్తాం
- ఈ అభివృద్ధి కోసం నిధులన్నీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఇస్తున్నాయి.. మా ఇళ్లలోంచి ఇవ్వడం లేదు
- అందుకే .. ఎంపీగా నేను గానీ ఎమ్మెల్యే గానీ మా టైం ఇస్తూ.. మరింత అభివృద్ధి చేస్తామని మాటిస్తున్నా ఎంపీ
దశల వారీగా అభివృద్ధి
- పార్లమెంట్ సభ్యురాలిగా ఎంపీ కోట కింద ఏడాదికి రూ. 5 కోట్లు వస్తాయి
- ఆ నిధులను అందరికీ సరిపెట్టాలి, నాకు ఒక అసెంబ్లీ కాదు.., 7 అసెంబ్లీ లు ఉన్నాయి
- అయినప్పటికీ అన్ని ప్రాంతాల నుంచి రిప్రజెంటేషన్స్ తీసుకుంటున్నాము
- దశ వారీగా అన్ని పనులు పూర్తి చేస్తా , సమస్యలు తీరుస్తా
- ఏగ్రామానికి వెళ్లిన రోడ్లు, నీళ్ళు అడుగుతున్నారు
- మున్ముందు తగు నీటి, రోడ్ల సమస్యలు పరిష్కరిస్థానుపరిహారం ఇవ్వాల్సిందే
- నేను మొన్న ఉదండాపూర్ నిర్వాసిత బాధితులను కలిసి వచ్చాను
- సిఎం మన జిల్లా వారే కాబట్టి.. ఫస్ట్ ప్రయారిటీ మన వాళ్ళకే ఉండాలి
- ఉదండాపూర్ రైతుల సమస్యపై ముఖ్యమంత్రి చొరవ చూపాలి
- శివాజీ స్ఫూర్తి తో హిందూ ధర్మ సంస్థాపన యువత ముందుకు రావాలి
- ఇక్కడ నేను రాజకీయాల కోసం మాట్లాడడం లేదు
- సిఎం రేవంత్ కూడా ఉదండాపూర్ రైతుల కోసం ఆలోచించాలి
- రైతు సర్వం కోల్పోయి ప్రాజెక్టు కోసం సహకరిస్తున్నారు. వారికి ప్రాధాన్యత ఇవ్వాలి
- మహబూబ్ నగర్ జిల్లాలో %=ఴ=% సమస్యలు పరిష్కారం చేయాలి
- ఎమ్మెల్యే సైతం చొరవ చూపాలి
- సర్వే చేయించి అర్హులు అందరికీ పరిహారం ఇవ్వాలి
- బాధితులతో కూర్చోబెట్టి మాట్లాడండి

# వసతి గృహాల్లో ఎమ్మెల్యే అకస్మిక తనిఖీలు

**విద్యార్థుల ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యేప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..! ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని ధీమా..!అదే రీతిలో విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే..!**

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 19**
ఆయన కనుచూపు ఎప్పుడు పేద విద్యార్థుల పేద ప్రజల విద్యా వైద్యం పైనే ఎందుకంటే నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యేగా అయ్యాడు ఆయనే షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎప్పుడు పేద విద్యార్థుల భవిష్యత్తుపై పేద ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించే ఎమ్మెల్యే ఆయననే అని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 740 మంది పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ ఆకలి తీర్చే అన్నదాతల మారాడు అదేవిధంగా బుధవారం నాడు షాద్ నగర్ పరిధిలోని కొందుర్గ్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ



వసతి గృహాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేసి విద్యార్థులతో కలిసి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాలతోపాటు సంక్షేమ వసతి గృహాలలో చదువులు కొనసాగించే పేద విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని అది వారి భవిష్యత్తు పెట్టుబడి అని అదే రీతిలో విద్యార్థులు బాగా చదువుకోని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వారు భవిష్యత్తు శిఖరాలను అవరోధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి పురుషోత్తం విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు..

# కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్ దాన్ని బండకేసి బాదండి. బండి

**కరీంనగర్ :** కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు స్కూటీ, తులం బంగారం, ప్రతి ఉద్యోగికి పీఆర్సీ, 4 డీఏలు, రైతులకు రైతు భరోసా, బోనస్, రుణమాఫీ బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్ అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్ ను బండకేసి బాదాలని ప్రజలకు పిలుపునిచ్చారు.టటీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని కొండా సత్య లక్ష్మీ గార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్, శంకర్, పాల్వాయి హరీష్ బాబు మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## టెక్ ఫార్మా సంప్రతి తార 2025 వేడుకలు



**పోచారం 19 ఫిబ్రవరి (న్యూస్ 9) ప్రతినిధి:** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపాలిటిలోని నల్ల నరసింహా రెడ్డి కళాశాలలో టెక్ ఫార్మా సంప్రతి మరియు తార 2025 వేడుకలు కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సైయింట్ లిమిటెడ్ ఫౌండర్ డాక్టర్ పద్మశ్రీ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులకోసం నాలుగు రోజులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రాజెక్ట్ వర్క్స్ కార్యక్రమాలు చేపట్టినందుకు నల్ల నరసింహారెడ్డి కాలేజీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. టెక్నాలజీ రోజురోజుకు పెరుగుతుండటంతో ఆ టెక్నాలజీని ఎలా భవిష్యత్తులో వినియోగించుకోవాలో విద్యార్థులకు తెలిపారు. రానున్న 10 సంవత్సరాలలో టెక్నాలజీ మరింత పెరుగుతుండటంతో విద్యార్థులకు చాలాఆపర్చునిటీలు వస్తాయి కాబట్టి విద్యార్థులుఒక టార్గెట్ తో ముందుకెళ్లాలని అన్నారు.

# హైందవ వీరుడు"గొప్ప పరిపాలనా దక్షకుడు ఛత్రపతి శివాజీ

**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సనాతన ధర్మ రక్షణ కోసం 17 ఏళ్ళ కే కత్తి పట్టిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ బండారి రమేష్"వి ఎచ్ పి రాష్ట్ర హిందూవాహిని,భజరంగ్ దళ్ , ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు**

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 19**
ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి నీ పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో వి ఎచ్ పి,భజరంగ్ దళ్ ,ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు,ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న %ఎశ్రీ౩% నవీన్ రెడ్డి,బండారి రమేష్,నెల్లి శ్రీవర్ధన్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్,శంకర్,చెట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మొఘల్లపై మొదట 17 ఏళ్ళ వయస్సులోనే తిరుగుబాటు చేసిన గొప్ప పోరాట యోధుడుఛత్రపతి శివాజీ తల్లి జిజియా బాయి శివాజీ కి చిన్నతనం నుండే మహా భారతం ,రామాయణం,గురించి చెప్పి నరనరాల్లో దేశభక్తి జాతీయవాదం అలవరిచిందిఆనాటి రాజుల కాలంలో సనాతన ధర్మం కోసం ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన ఛత్రపతి శివాజీ సనాతన సామ్రాజ్యాన్ని స్థాపించాడుగొప్ప పరిపాలన దక్షకుడిగా పాలన కొనసాగిస్తూ ఈ రోజు భారతదేశ హిందూ దేశంగా వుందంటే ఛత్రపతి శివాజీ లాంటి గొప్ప గొప్ప వీరుల త్యాగ ఫలితమే అని గుర్తు చేస్తూఈ రోజు యువత దేశభక్తి కలిగి,శివాజీ మహారాజ్ లాంటి గొప్ప వీరులను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని అందులో హిందూ స్ఫూర్తి నిచ్చే చావా సినిమా ను అందరూ చూడాలని పిలుపునిచ్చారుబండారి రమేష్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ లాంటి వీరుల లేకుంటే ఈ రోజు హిందూ అనే జాతే వుండేది కాదు,హిందువులంతా ఐక్యంగా ఉండి వారి శక్తి నీ ప్రదర్శిస్తే నే మన మనుగడ సాధ్యం అవుతుందని తెలిపారు హిందూ అనుబంధ సంఘాలు అన్ని కలిసి షాద్ నగర్ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని తమ దేశ భక్తిని చాటుకున్నారుకార్యక్రమంలో గోడాల రమేష్,మహేష్, మైరమోని మహేష్,విజయ్,అమ్ములు,వంశి,ఋషి,ప్రకాష్ పాల్గొన్నారు



## నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వివరించిన

**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**

**నకిరేకల్ 19 ఫిబ్రవరి,( న్యూస్ 9 )**
నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మంగళవారం జూబ్లిహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి పనుల కొరకు నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని నియెజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి వివరించడం జరిగిందని తెలియజేస్తూ అందుకుగాను ముఖ్యమంత్రి సానూకులంగా స్పందించడం జరిగిందని తెలియజేయడం జరిగింది.



## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

**వరంగల్ 19 ఫిబ్రవరి,2025**
జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- మార్చి, 08వ తేదీన శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు.ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం" అని తెలిపారు. మార్చి, 08-2025 శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ-లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:17.02.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము.ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల. జీవన్ గౌడ్, పోలీస్ ఉన్నతాధికారులు షేక్ సలీమా, రవీందర్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.ఇట్లుజిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్.








## పోలీసులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం

**న్యూస్ 9 అమరావతి:-**
తమ ఆదేశాలను లెక్క చేయట్లేదంటూ పోలీసులపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యక్తులపై కేసులు పెట్టడం, వారిని కొట్టడం, లోపలేయడం తప్ప మీరేం చేస్తున్నారంటూ మండిపడింది. కేసులు పెట్టి లోపలేస్తున్నారే తప్ప, ఏ కేసులోనూ దర్యాప్తు చేయడం లేదని ఫైరయ్యింది. ఇలాంటి తీరును తాము సహించబోమని హెచ్చరించింది. ఓ పిటిషన్ విచారణ సందర్భంగా పోలీసులపై కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.



## జీవితాలతో ఆట! ఉసురు తీస్తున్న బెట్టింగ్‌లు




**కరీంనగర్**
పల్లె, పట్నం తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో యువత పొద్దస్తమానం చేతిలో సెల్?ఫోన్ పట్టుకుని ఆన్?లైన్ ఆటల్లో మునిగి తేలుతోంది. విద్యార్థులు కూడా వీటికి అలవాటు పడి చదువులను నాశనం చేసుకుంటున్నారు. ఈజీగా మనీ సంపాదించుకోవచ్చు అనే భ్రమలో పడి సోషల్ మీడియాలో వస్తున్న యాడ్స్.. వాళ్లను అటువైపు మరలేలా చేస్తున్నాయి. అత్యాశకుపోయిన యువకులు రూ. లక్షలు తగలే స్తున్నారు. అప్పులు చేసి మరీ ఆడుతున్నారు. తాము నష్టపోతున్నామని తెలుసుకునేసరికి అప్పులు పెరిగిపోయి ఆస్తులకు ఎసరు వస్తోంది. ఈ క్రమంలో కన్నవారితో గొడవలకు దిగుతు న్నారు. డబ్బులు ఇవ్వకుంటే ఆత్మహత్య చేస ుకుంటామంటూ తల్లిదండ్రులను బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఘటనలూ ఉన్నాయి. దీంతో కొందరు తల్లిదండ్రులు ఆస్తులు అమ్మి తమ పిల్లల చేతుల్లో డబ్బులు పెడుతున్నారు. ఇంకొందరు కుటుంబ సభ్యులకు సమాధానం చెప్ప లేక, అప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో%౨ఁ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటీవల కాలంలో ఆత్మహత్య చేసుకున్న కొందరు యువకుల కేసులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నెల రోజుల్లో ముగ్గురు యువకులు ఆన్?లైన్ గేమ్‌లతో నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడినట్టు తెలుస్తోంది. చేతికందిన కొడుకు కళ్ల ముందే చనిపోవడంతో కన్నవారికి కడుపుకోత మిగులుతోంది. ఇదే సమయంలో అప్పులు తీర్చ డం. కుటుంబాన్ని పోషించడం వారికి భారంగా మారుతోంది. అప్పులు తీర్చలేక కొందరు ఆత్మ హత్య చేసుకోగా.. మరికొందరు బిషాణా ఎత్తేశారు. దీంతో వారికి అప్పులు ఇచ్చినవారు లబోదిబోమంటున్నారు. ముందు నష్టాలు.. .ఇంటర్‌నెట్‌లో ఏదైనా సైట్ ఓపెన్ చేయగానే అందులో ఓ పక్కన ఆన్ లైన్ రమ్మీ, క్యాసినో, రౌలట్ లాంటి గ్యాబ్లింగ్ ఆటలు అనేకం కనిపిస్తుంటాయి. వీటికి అట్రాక్ట్ అయి సరదాగా ఆడడం మొదలుపెడితే ప్రారంభంలో డబ్బులు వచ్చేలా చేసి ఆశ పుట్టిస్తారు. ఆ తర్వాత నాలుగైదుసార్లు డబ్బులు పోగొట్టుకుంటే.. ఒకటి, రెండు సార్లు డబ్బులు లాభం వచ్చేలా చేసి మళ్లీ ఆశ కల్పిస్తారు. ఇలా సాఫ్ట్ వేర్ లోనే సెట్ చేసి పెడతారు. ఇందులో లాభాలు రావడం కంటే నష్టపోయినవాళ్లే వేలాదిగా ఉంటారు. చాలామంది యువకులకు ఇదొక వ్యసనంగా మారడంతో రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. బెట్టింగ్ కోసం లోన్ యాప్ నుంచి, తెలిసినవారి నుంచి, క్రెడిట్ కార్డుల నుంచి అప్పులు చేయడం.. చివరికి అవి తీర్చలేక ఆస్తులు అమ్ముకోవడం చాలాచోట్ల జరుగుతోంది. ఆస్తులేవి లేని యువకులు డిప్రెషన్ లోకి వెళ్లి చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

## భారతీయులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను ఖండించండి!




**-పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృధ్వి, ఉపాధ్యక్షులు బి. నర్సింహారావు**
**-ట్రంపు చర్యలను, మోడీ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో పి.డి.ఎస్.యు. నిరసన**

**వరంగల్ 19 ఫిబ్రవరి,2025**
అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులంటూ దోపిడి దారులుగా,దొంగలుగా చిత్రీకరించి, అక్రమంగా బందించి, దేశం సరిహద్దులు దాటిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గ పూరిత దుశ్చర్యలను ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావులు కోరారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో అమెరికాలో భారతీయుల పట్ల డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను, భారతీయులకు అవమానం జరిగినా స్పందించకుండా నోరు మెదపని మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపటం జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పృద్వి, బి.నరసింహరావులు మాట్లాడుతూ అమెరికా లాంటి అగ్ర రాజ్యాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు పేద దేశాలపై బలవంతంగా రుద్దడం వలన వివిధ దేశాలలో వలసలు పెరిగాయని, ఇలాంటి వలసలతోనే ప్రపంచ ఆర్థిక శక్తిగా అగ్రరాజ్యంగా ఎదిగిన అమెరికా నేడు కుటిల ప్రయోజనాల కోసం వివిధ దేశాల పౌరులను, భారతీయులను అక్రమ వలసదారులంటూ మెడబట్టి గెంటివేయడం హేయమైన చర్య అని అన్నారు. విద్యా, ప్రయివేటు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలకై అమెరికా వెళ్ళిన వివిధ దేశాల పౌరుల జీవితాలు, వారి కుటుంబాలు తలకాయలేని ట్రంప్ చర్యల వలన నేడు ప్రశ్నార్థకంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ప్రభుత్వానికి ఏమాత్రం నీతీ, నిజాయితీ ఉన్న ప్రపంచంలోని వివిధ దేశాలతో చేసుకున్న ఒప్పందాలను, వ్యాపార లావదేవీలను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యా, ప్రయివేటు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలకై అమెరికా ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం డోనాల్డ్ ట్రంప్ పట్ల గుడ్డి విశ్వాసాన్ని విడనాడి, భారతీయ విద్యార్థులపై ట్రంప్ సాగిస్తున్న దుశ్చర్యలను ఖండించి, భారతీయులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రక్షణ చర్యలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య, పి. అనూష, కె.యు. కన్వీనర్ బాలు, నాయకులు శ్రీజ,సాధన, భానుప్రియ, హర్షిత, చందన, అంజు, కుమార్, ఉమేష్, గణేష్, వంశీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీ నేత చేతివాటం.. మిర్చీ బస్తాలు మాయం



**గుంటూరు :** గుంటూరు మిర్చి యార్డ్‌లో రైతుల 14 మిర్చి టిక్కీలు మాయమయ్యాయి. మిర్చి యార్డ్‌కు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వచ్చిన సమయంలో మిర్చి బస్తాలు మెట్టు కట్టిన చోట తోపులాట జరిగింది. భయంతో రైతులు అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోయారు. కాసేపటికి తమ బస్తాల వద్దకు వచ్చి చూసుకున్న రైతులకు షాక్ తగిలింది. ఇద్దరు రైతులకు చెందిన 14 మిర్చి టిక్కీలు మాయమయ్యాయి. మిర్చి టిక్కీలు మాయమవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. గుంటూరు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అనుచరుడు సానుగంటి చైతన్య మిర్చి టిక్కీలు దొంగిలించినట్లు యార్డ్ అధికారులు గుర్తించారు.ఇసుజు ట్రక్కులో మిర్చి టిక్కీలు చైతన్య తీసుకెళ్తున్నట్లు యార్డ్ సీసీ పుటేజీలలో కనబడింది. రెండు రోజుల కిందట సరుకు అమ్ముకోవడానికి గుంటూరు మిర్చి యార్డ్‌కు పల్నాడు జిల్లా వెల్దుర్తికి చెందిన నారాయణ, వెంకట సుబ్బయ్య అనే రైతులు వచ్చారు. నారాయణ, వెంకట సుబ్బయ్యకు చెందిన 14మిర్చి టిక్కీలను చైతన్య ఎత్తుకెళ్లాడు. యార్డ్ అధికారులు విషయాన్ని పోలీసులకు చెప్పారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. చైతన్య కోసం గాలిస్తున్నారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీశైలం:**ఇక శ్రీశైల బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. ఇక ఈనెల 20వ తేదిన తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం తరుపున, 21న విజయవాడ ఇంద్రకీలద్రీశ్రీ దుర్గా మల్లేశ్వం స్వామివార్ల దేవస్థానం, ఈనెల 22న ఉదయం కానిపాకం శ్రీవరసిద్ధివినాయకస్వామివార్ల దేవస్థానం తరుపున, సాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పట్టవ స్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించనున్నారు. ఇక 23వ తేది రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇవ్వనున్నారు.లిచలువ పందిర్లులి:శ్రీశైలంకు పెద్ద సంఖ్యలో భక్తులు రాకను దృష్టిలో పెట్టుకొని అవసరమైన ఏర్పాట్లను గావించారు. ఇందులో భాగంగా పలుచోట్ల భక్తులు సెదతీరేందుకు చలువ పందిర్లు వేశారు. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణములో ఈ చలువపందిర్లు ఏర్పాటు- చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 19 నుండి 1వ తేది వరకు అన్ని ఆర్జిత సేవలు పరోక్షసేవలు దేవస్థానం అధికారులు నిలిపివేశారు.ఈ ఉత్సవ రోజులలో భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అయితే జ్యోతిర్ముడి



కలిగియున్న శివదీక్షాభక్తులకు మాత్రం ఉత్సవాలలో అయిదు రోజులపాటు- అనగా 19 నుండి 23 వరకు నిర్ణీత వేళలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనమునకు అవకాశం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు.ఉత్సవాలలో ఈనెల 23వ తేది రాత్రి గం.7.30 నుండి మార్చి 1 రాత్రి వరకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం పూర్తిగా నిలిపి వేయనున్నారు. ఇక ప్రముఖులకు ఉత్సవ రోజులలో 19 నుండి 1 వరకు విరామ దర్శన వేళలో మాత్రమే దర్శనం కల్పించనున్నారు. సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ విరామ దర్శనం ఏర్పాటుచేశారు. నాలుగు విడతలుగా వారికి అవకాశం ఉంటుంది. ఇందులో రెండువిడతలు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మరో రెండు విడత కల్పించనున్నారు.
ఇక భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు- చేయడం జరిగింది. ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు- చేయడం గమనార్హం.ఉచితదర్శన క్యూలైను రథశాల నుంచి ప్రారంభమవుతుంది. రథశాల వద్ద నుంచి క్యూలైన్లలో ప్రవేశించిన ఉచిత సర్వదర్శనం భక్తులకు క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం కల్పించబడుతుంది.ఈ సర్వదర్శనం భక్తులకు క్యూ కాంప్లెక్స్ నందు వేచి వుండేందుకువీలుగా మొత్తం 17 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. శీఘ్రదర్శనం (రుసుము రూ.200లు) క్యూలైను క్యూకాంప్లెక్సు కుడివైపున (క్యాంటిన్ భవనం తొలగించిన చో) నుంచి ప్రారంభమవుతుంది. అతిశీఘ్రదర్శన క్యూలైన్ (రుసుము రూ.500) క్యాంపుకోర్టు భవనము నుండి ప్రారంభమవుతుంది.వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లుల క్యూలైన్ ఉమరామాలింగేశ్వరస్వామి ఆలయం ముందు నుంచి ప్రారంబించనున్నారు.ఈ క్యూలైన్ల ద్వారా వచ్చే భక్తులు వేచివుండేందుకు క్యూకాంప్లెక్స్ నందు మొత్తం 8 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లు- చేశారు. క్యూకాంప్లెక్స్ లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు-, మంచినీరు అందించనున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారుశివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ :ఇక శివదీక్షను స్వీకరించిన దీక్షాభక్తులను ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతించనున్నారు. ఆలయ ఉత్తరభాగంలోగల చంద్రవతి కల్యాణమండపం నుంచి ఈ క్యూలైన్ ప్రారంభించనున్నారు..శివదీక్షాభక్తులు దర్శనానికి వేచివుండే విధంగా చంద్రవతి కల్యాణమండపంలో మొత్తం 4 కంపార్టుమెంట్లు- ఏర్పాటు- చేశారు..

# రెండు బాంబులు.. ఒకటి తుస్సు.. మరొకటి బ్లాస్ట్!

**గన్నవరం :**బాంబులు ఎన్నో రకాలు.. అయితే పొలిటికల్ బాంబులు కోసం ఎవరూ విని ఉండరు. ఏపీలో మాత్రం ట్రూత్ బాంబులు, పొలిటికల్ బాంబులు ఈ మధ్య పేల్చుతున్నారు. కొన్ని భారీ సౌండ్ చేస్తుంటే.. మరికొన్ని తుస్సుమంటున్నాయి. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై ట్రూత్ బాంబ్ పేల్చుతామని నిన్న వైసీపీ టైమ్ చెప్పింది. రాత్రి 7 గంటలకు టైమ్ బాంబులా ట్రూత్ బాంబు పేల్చి రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తామని ప్రకటించింది. అయితే అదే టైమ్ కు టీడీపీ ఆటం బాంబు పేల్చింది. దీంతో రెండు పార్టీల పేల్చిన పొలిటికల్ బాంబులు ఏపీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ సోషల్ మీడియా ముందుగా ఈ ట్రూత్ బాంబులు, టైమ్ బాంబుల కల్చర్ తీసుకువచ్చింది. గత ఏడాది అక్టోబరు 23న టీడీపీ తన సోషల్ మీడియాలో ఒక పోస్టు చేసింది. "రేపు మధ్యాహ్నం 12 గంటలకు బిగ్ ఎక్స్ పోజ్ కమింగ్ ఆన్ 24 అక్టోబర్ 12 పీఎం" అప్పట్లో టీడీపీ సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్ అయింది. దీనికి పోటీగా



వైసీపీ కూడా అదే సమయంలో బ్లాస్టింగ్ న్యూస్ రిలీజ్ చేస్తామని చెప్పింది. ఇలా రెండు పార్టీలు పోటాపోటీగా చేసిన పోస్టులు అప్పట్లో వైరల్ అయ్యాయి.అయితే అప్పట్లో రెండు పార్టీలు రివీల్ చేస్తామన్న సెన్సేషన్ మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదు. మాజీ సీఎం జగన్ వేసిన దావాపై ఆయన తల్లి విజయమ్మ రాసిన లేఖను టీడీపీ పోస్టు చేసి అదే బిగ్ ఎక్స్ పోజ్ అంటూ చెప్పుకుంది. అయితే అప్పటికే ఓ పత్రికతో పాటు వైబ్, యూట్యూబ్ చానళ్లో ఆ అంశం ప్రచారం జరగడంతో టీడీపీ చెప్పుకున్న సెన్సేషన్ క్రియేట్ చేయలేకపోయింది. అదేవిధంగా అదే సమయానికి బిగ్ బ్లాస్ట్ అన్న వైసీపీ కూడా పేర్లు లేకుండా ఓ టీడీపీ నేతకు డ్రగ్స్ లింకులు ఉన్నాయంటూ ఆధారాలు లేని పోస్టు వేసి తుస్సుమనిపించింది.ఇక తాజాగా అదే క్రమంలో వల్లభనేని వంశీ ఎపిసోడులో ట్రూత్ బాంబు పేల్చుతామంటూ నిన్న ప్రకటించింది. రాష్ట్రంలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా ఉన్న కేసులో వైసీపీ ఏం బాంబు పేల్చుతుందా? అంటూ అంతా ఎదురుచూశారు. అయితే అప్పటికే అందరికీ తెలిసిన సత్యవర్ధన్ వాంగ్మూలాన్ని బయటపెట్టి అభిమానుల ఉత్కంఠను వైసీపీ నీరుగార్చేసింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో తన ఫిర్యాదును ఉపసంహరించుకుంటూ సత్యవర్ధన్ గతంలో మేజిస్ట్రేట్ కు వాంగ్మూలమిచ్చారు. అయితే సత్యవర్ధన్ ను నమోదు చేశారు.

# దాయాది పాక్ మొండితనం కాశ్మీర్ విషయంలో అలవి కాని తీర్మానం!



**కాశ్మీర్ :**పాకిస్తాన్ కి భారత్ అంటే ఎపుడూ ద్వేషమే అన్నది పదే పదే రుజువు అవుతూనే ఉంది. పాకిస్తాన్ తన దేశాన్ని తాను చక్కదిద్దుకోలేని స్థితిలో ఉందని జాతీయ వాదులు అందుకే పరిహాస్తూంటారు. ఇక తనకు వల్ల కానిది తన పరిధిలో లేనిది అలవి కాని డిమాండ్లు చేయడం పాక్ కి అలవాటే అని అంటు న్నారు.ఇపుడు కూడా పాకిస్తాన్ అలాంటి తీర్మానం ఒకటి చేసింది. కాశ్మీర్ లో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని పాకిస్థాన్ పార్లమెంట్ లో ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలని కూడా కోరింది. కాశ్మీర్ ప్రజలు తమ ప్రజాస్వామిక హక్కులను ఉపయోగిం చుకునేలా భారత్ చేయాలని సూచిస్తోంది .నిజానికి చూస్తే ప్రజాస్వామ్యం అంటూ పాకిస్థాన్ భారత్ కి చెప్పడమే వింత అని అంటున్నారు పాకిస్థాన్ లో ఏ రకమైన పాలన సాగుతోంది అన్నది తెలిసిందే అంటున్నారు. ఇక తనకు సంబంధం లేని తన పరిధిలో లేని అంశాల మీద తీర్మానాలు చేసి అభాసుపాలు కావడం పాక్ కి ఇదే మొదటిసారి కాదని అంటున్నారు. గతంలో అనేక సార్లు పాక్ ఇలాగే చేసింది అని గుర్తు చేసుకుంటున్నారు.కాశ్మీర్ విషయంలో తాజాగా పార్లమెంట్ లో తీర్మానం పెట్టి పాక్ ఏకగ్రీవంగా ఆమోదం పొందేలా చేయడంలో ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ తీర్మానాన్ని కాశ్మీర్ వ్యవహారాల ఇంజనీర్ అమీర్ ముకం పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన కాశ్మీర్ గురించి చాలా మాటలే చెప్పారు. కాశ్మీరీల హక్కుల కోసం పాకిస్థాన్ నైతికంగా రాజకీయంగా దౌత్య పరంగా మద్దతు ఇస్తుందని చెబుతున్నారు.కాశ్మీరు లో మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని అలాగే అక్కడ నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణులను విడనాడాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విధంగా రూపొందించిన తీర్మానాన్ని పాక్ పార్లమెంట్ లో ఆమోదిం చారు.విషయానికి వస్తే భారత్ లో కాశ్మీర్ అంతర్భాగం అని భారత్ పదే పదే చెబుతూ వస్తోంది. పైగా 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ కాశ్మీర్ కి ప్రత్యేక హోదా అన్నది ఇక లేదు. అదే విధంగా చూస్తే జమ్మూ అండ్ కాశ్మీర్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా రూపొందించబడ్డాయి. ఇక చాలా ఏళ్ళుగా భారత్ పాక్ ల మధ్య సంబంధాలు క్షీణ దశకు చేరుకున్నాయి.ఉవన్నీ పక్కన పెడితే కాశ్మీర్ అన్నది భారత్ లో ఎప్పటికీ భాగమే అని భారత్ చాలా గట్టిగా అనేక అంతర్జాతీయ వేదికల మీద చెబుతూనే ఉంది. ఈ విషయంలో పాకిస్తాన్ చేస్తున్న మొండి వాదనను కూడా తిప్పికొడుతోంది.కానీ దాయాది పాక్ మాత్రం కాశ్మీర్ జపం వీడడం లేదు.నిజానికి పాక్ లో ప్రజల హక్కులు ఎక్కడ అన్న ప్రశ్న ఆ దేశం వేసుకో వాలని అంటున్నారు. అంతే కాదు ఆకలి, నిరు ద్యోగం అశాంతితో పాక్ అల్లల్లాడిపోతోంది ముందు తన దేశం మీద పాక్ దృష్టి పెట్టి చక్కది ద్దుకుంటే బాగుంటుందని జాతీయ వాదులు దాయాదికి సూచి స్తున్నారు. ఈ తీర్మానాన్ని భారత్ ఏ మాత్రం సీరియస్ గా తీసు కునే అవకాశాలు లేవని అంటున్నారు. పాక్ తన దేశంలో సమస్యలను పక్క దోవ పట్టించడానికే అన్న తెస్తున్నారు.

# నాడూ నేడూ మేమే జగన్ కి పోలీస్ కౌంటర్



**విజయవాడ :**తాము ఎపుడూ రాజకీయానికి సెల్యూట్ కొట్టలేదని చట్టం, ధర్మం, న్యాయం, సత్యం అనే నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తామని ఏపీ పోలీసు అధికారుల సంఘం ఘాటైన కౌంటర్ ఇచ్చింది. తాము ఎవరి కోసమో పనిచేయమని లా అండ్ ఆర్డర్ కోసం చట్టబద్ధంగానే పనిచేస్తామని సంఘం అధ్యక్షుడు జే శ్రీనివాసరావు సీరియస్ గానే రియాక్ట్ అయ్యారు. ఇంతకీ పోలీసులకు ఇంత కోపం రావడానికి కారణం జగన్ చేసిన కామెంట్స్. ఆయన తమ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ జిల్లా జైలులో ములాఖత్ సందర్భంగా కలిసారు. అనంతరం మీడియా ముందు ఆగ్రవేశాలు జగన్ ప్రదర్శించారు.ఏపీలో శాంతి భద్రతలు లేవని జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ రోజు అధికార పార్టీకి కొమ్ము కాసిన వారిని వదిలి పెట్టబోమని ఆయన అన్నారు. వారు రిటైర్ అయినా లేక సప్త సముద్రాల అవతల ఉన్నా వారిని తెచ్చి మరీ బట్టలు ఊడగొడతామని జగన్ చేసిన ఈ కామెంట్స్ పోలీసులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి.పోలీసుల సంఘం దీనిని చాలా తీవ్రంగా తీసుకుంది. దాంతో శ్రీనివాసరావు మీడియా ముందుకు వచ్చి జగన్ మీద ఫైర్ అయ్యారు. సీఎం గా పనిచేసిన జగన్ ఈ విధంగా మాట్లాడటం తగునా అని ప్రశ్నించారు. ఆయనే ఈ విధంగా మాట్లాడితే ఇక ఆయన తరువాత స్థాయి వారు వైసీపీలో ఏ విధంగా మాట్లాడుతారో ఊహించగలమా అన్నారు.పోలీసులు ఇపుడు మారిపోయారని వైసీపీ అధినేతకు అనిపించడం చిత్రమని అన్నారు సరిగ్గా ఎనిమిది నెలల క్రితం వీరంతా జగన్ ప్రభుత్వంలో పనిచేసిన వారే అని ఆయన చెప్పారు. మరి ఆనాడూ ఈనాడూ నాలుగు సింహాలకే సలాం చేస్తూ వచ్చారు తప్ప ఎవరికీ కాదని ఆయన స్పష్టం చేశారు.జగన్ మాట్లాడుతున్నది కేవలం రాజకీయ ప్రయోజనాలకు దృష్టిలో ఉంచుకుని మాత్రమే అని అన్నారు. ఏపీలో శాంతి భద్రతలు దిగజారాయని జగన్ వ్యాఖ్యానించడం తగదని అన్నారు. బట్టలూడదీసి నిలబెడతామని జగన్ వ్యాఖ్యానించడం సమంజసమా అని ప్రశ్నించారు. జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా వారిని పూర్తిగా బెదిరిస్తున్నట్లుగా ఉందని కూడా అన్నారు.ఈ తరహా బెదిరింపులు జగన్ మానుకోవాలని ఆయన కోరారు. జగన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ఉంటుందని అన్నారు. పోలీసులకు రాజకీయాలతో సంబంధం లేదని అన్నింటికీ అతీతంగా వారు విధులను నిర్వహిస్తారని చెప్పారు.జగన్ బెదిరింపులు చూస్తుంటే ఆయనకు చట్టం పట్ల ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవం లేదని అర్థమవుతోందని శ్రీనివాసరావు విమర్శించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిదేళ్ళ పాటు చేసిన వారు ఈ విధంగా మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అన్నారు.జగన్ ఈ తరహా వ్యాఖ్యలతో ఏ రకమైన సందేశం ప్రజస్వామాన్ని నమ్మిన వారికి ఇస్తున్నారని నిలదీశారు. జగన్ తాను చేసిన ఈ బెదిరింపు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాల్సిందే అన్నది తమ డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే గతంలో జగన్ సీఎం గా ఉన్నపుడు పోలీసుల మీద టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శలు చేసేవారు. ఆ సమయంలోనూ పోలీసుల సంఘం నుంచి ఇదే రకమైన కౌంటర్లు వచ్చేవి. ఇపుడు వారు వీరు అయ్యారు. పోలీసులు మాత్రం ఎపుడూ తామే కార్నర్ అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎంలుగా చేసిన వారు సైతం అధికారంలో ఎలా ఉంటుందో పాలన గురించి పూర్తిగా తెలిసి మరీ ఈ విమర్శలు చేయడమేంటి అని పోలీసు అధికారులు అంటున్నారు.

# శ్రీవారి ఆలయం వద్ద బూతులతో రెచ్చిపోయిన బోర్డు సభ్యుడు..

**తిరుమల:** కలియుగ దైవమైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో బోర్డు సభ్యుడు బూతులతో రెచ్చి పోయారు. గోవింద నామస్మరణతో మార్మోగాల్సిన తిరుమలలో పాలక మండలి సభ్యుడే.. అక్కడ పని చేసే ఉద్యోగి పై బూతులతో విరుచుకు పడటం వైరల్ అవుతోంది. భక్తుల సమక్షంలోనే.. పవిత్ర మైన ఆలయ మహాద్వారం వద్ద పాలక మండలి సభ్యుడే ఈ రకంగా వ్యవహరించటం పైన శ్రీవారి భక్తులు మండి పడుతున్నారు. పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించిన బోర్డు సభ్యుడి పైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. బోర్డు సభ్యుడి తీరుతోతిరుమలలో టీటీడీ పాలక మండలి సభ్యుడు ప్రవర్తన పైన భక్తులు మండిపడుతున్నారు. ఆలయ మహాద్వారం గేటు ద్వారా ఎవరినీ బయటకు పంపటం లేదని సమాధానం ఇచ్చినందుకు ఉద్యోగి పై పరుష పదజాలంతో ఆలయం ఎదుటే దూషించారు. బోర్డు సభ్యుడు నరేష్‌కుమార్ వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తమవారితో కలిసి మహాద్వారం వద్ద కు



చేరుకున్నారు. బోర్డు సభ్యుడి సహాయకుడు గేటు తీయాలని ఉద్యోగి బాలాజీని కోరారు. మహా ద్వారం గేటు ద్వారా ఎవరినీ పంపడం లేదని, అభ్యంతరం ఉంటే ఉన్నతాధికారులను సంప్రదిం చాలని ఉద్యోగి సమాధానమిచ్చారు. ఉద్యోగి పై మండిపాటుదీంతో సహనం కోల్పోయిన బోర్డు సభ్యుడు నరేష్?కుమార్?ఉద్యోగిపై అసభ్య దూషణకు దిగటంతో భక్తులు విస్తుపోయారు. ఉద్యోగిని ఉద్దేశించి బోర్డు సభ్యుడు..నరేశ్ కుమార్ "నిన్ను ఇక్కడ పెట్టిందె వరు, ఏమనుకుంటు న్నావు.. ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలియదా. థర్డ్ క్లాస్ వ్యక్తులను ఇక్కడ ఎవరు ఉంచారు. వాడి పేరేంటి. నీకు ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలియదా" అంటూ...ఉద్యోగి పై బూతులతో రెచ్చిపోయారు. దీంతో, పవిత్రమైన శ్రీవారి ఆలయంలో బోర్డు సభ్యుడు భక్తిశ్రద్ధలతో ఉండకుండా బూతులు మాట్లాడటం ఏంటి అని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగు లు, సిబ్బంది, భక్తులకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే సంయమనం కోల్పోయి వీధిరౌడీలా దూష ణలకు దిగి వ్యక్తం చేస్తున్నారు. భక్తుల ఆగ్రహంసమస్య ఏదైనా ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. బోర్డు సభ్యుడిగా ఉంటూ ఇలా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులపై పెత్తనం ప్రదర్శించడం ఏంటని భక్తులు మండిపడుతు న్నారు. ఈ సమయంలోనే మహద్వారం వద్దకు చేరుకున్న టీటీడీ వీజీఓ బయటకు పంపారు.

# ఉద్యోగులు, విద్యా సంస్థలకు ప్రత్యేక సెలవు



**గోదావరి జిల్లా:**వచ్చే వారం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వరుసగా రెండు రోజులు సెలవులు రానున్నాయి. ఈ నెల 26న మహాశివరాత్రి సెలవు. కాగా, 27న ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఉద్యోగులు.. ఉపాధ్యా యులకు ప్రత్యేకంగా సెలవు ఇవ్వాలని ఎన్నికల ప్రధానాధికారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. అదే సమయంలో అవసరమైతే ఓట్ల లెక్కింపు రోజు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సెలవు పైన నిర్ణయం తీసుకోవాలని సీఈవో వివేక్ యాదవ్ ఆదేశించారు. 27న పోలింగ్ జరగనుండగా.. మార్చి 3న ఓట్ల లెక్కింపు కు నిర్ణయించారు.ఏపీలో రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. క్రిష్ణా - గుంటూరు, అదే విధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. ఇప్పటికే అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అటు ఎన్నికల అధికారులు ఏర్పాట్ల కసరత్తు తుది దశకు చేరింది. ఈ సమయంలోనే ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలింగ్ ముందు రోజు.. ఓటింగ్ రోజున సెలవు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.రాష్ట్రంలోని 16 జిల్లాల్లో 27న పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మార్చి 3న జరుగు తుంది. ఇక, ఏపీలోని ఉద్యోగులు.. ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని సూచించారు. ఎన్నిక లు జరిగే నియో జకవర్గాల పరిధిలో ఓటర్లుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపా ధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుంది. అం దుకే ఆ రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 19, :** నిరుపే దలకు అందాల్సిన రేషన్ బియ్యం ను ఇత రుల దగ్గర తక్కువ రేటుకు కొని మహారాష్ట్ర కు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బి య్యాన్ని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట ట్టకున్నారు. వివరాల్లోకి వెళితే.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు కేరమేరి మండలం లోని వివిధ గ్రామాల నుండి మహారాష్ట్ర కి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఈ రోజు టాస్క్ ఫోర్స్ పోలీసులు కెరమేరి మండల లోని అనర్పల్లి గ్రామం లో తణిఖీలు చేపట్టారు. అనార్పల్లి గ్రామానికి చెందిన భానోత్.విజయ్ కుమార్ కి చెందిన బొలెరో పికప్ బండి 0308 ను ఆపి అందులో తనిఖీ చేపట్టగా అందులో అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను,పట్టుకొని కేరమేరీ పోలీస్ స్టేషన్ కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ తనిఖీలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ వెంకటేష్ , టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ రమేష్, సంజీవ్, దేవేందర్ లు పాల్గొన్నారు.

## దోసకాయపై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రం గీసిన బాస బాల్ కిషన్



**మద్నూర్: ఫిబ్రవరి 19,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో మరాఠ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మద్నూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బాస బాల్ కిషన్ దోసకాయపై చూడ చక్కని చిత్రం వేశారు. హిందూ సంస్కృతి ఉన్నతి కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎనలేని కృషి చేశారని చిత్రం ద్వారా సందేశాన్ని ఇచ్చారు. బాస బాల్ కిషన్ను పలువురు అభినందనలు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు కృషి చేయాలి : రాజ్ కుమార్ రెడ్డి

**కానుకుర్తి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కణ**



**నారాయణపేట: ఫిబ్రవరి 19**
:ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో యువత పయనించి అందరికీ ఆదర్శంగా నిలవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా నారాయ ణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని సూచిం చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కణ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి నిర్వాహకులు ఖడ్గం అందజేశారు. అంతక ముందు ఆయనను నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, వెంకటరావు, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు, మేంగ్జీ నందుకుమార్, బసుదే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోత్కపల్లి పోలీసుల దాడి



**ఓదెల : ఫిబ్రవరి 19,:** పెద్దపల్లి జిల్లా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ,ఓదెల గ్రామ శివారు హరిపురం రోడ్డు వైపు కొంతమంది వ్యక్తులు, కలసి పేకాట ఆడుతున్నార ని నమ్మదగిన సమాచారంపై పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి తొమ్మిది మంది వ్యక్తులను, అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఏడు వేల ఒక వందరూపాయలు మూడు మొబైల్ ఫోన్లు, నాలుగు టూ వీలర్స్, పేక పత్తులు స్వాధీనం చేసుకున్నారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. :పేకాట ఆడిన వారి వివరాలు,1, మంద కుమారస్వామి2,రాచర్ల రమేష్3, చెరుకు మహేష్4,కొక్కుల రవీందర్5,పెండెం సమ్మ య్య6,పెండెమ్ లక్ష్మణ్7,పసెడ్ల స్వామి 8,పసెడ్ల సతీష్9, గడ్డం యాదగిరి, అందరిదీ ఓదెల గ్రామం ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, మాట్లాడుతూ.. గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతి రేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 871 2656514, కు సమాచారం అందించాలని సూచించారు.
చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్ప డిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమా చారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంద న్నారు.ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, కానిస్టేబుల్ రాజేందర్, ప్రశాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని మరిచిన కేంద్ర బడ్జెట్

**అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా పున సమీక్షించాలి**
**సీపీఎం ఆధ్వర్యంలో నిరసన**



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 :**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి పూర్తిగా విస్మరించిందని, అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ పున సమీక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమకు అనుకూలంగా ఉన్న మద్దతు ఇచ్చిన బీహార్, ఆంధ్రప్రదేశ రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ప్రధానంగా వ్యవసాయ విద్య,వైద్య,కార్మిక రంగాలకు తీవ్ర నిర్లక్ష్యం చేశారని, దీనివలన భవిష్యత్తులో ఈ రంగాలలో ఆధారపడిన వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ఆర్థిక విద్య పై అవగాహన కార్యక్రమం

**సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న**



**ఆదిలాబాద్ జిల్లా, భీంపూర్: ఫిబ్రవరి 19,** ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం పిప్పల్ కొటి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు ఆర్థిక విద్య పై విడ్స్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న మావల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ (ఎన్.సి.ఎఫ్.ఇ) సౌజన్యంతో పాఠశాలల యందు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పి స్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని అన్నారు. బ్యాంకు సేవలు వినియోగించుకుంటున్న ప్రతి ఒక్కరు ఆర్థిక అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు ఆర్థిక విషయాల పట్ల ఇప్పటి నుండే అవగాహన కలిగి ఉండడం వలన భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సంపాదన, ఖర్చులకు అనుగుణంగా డబ్బును పొదుపు చేసుకోవాలన్నారు. డబ్బు పొదుపు విషయంలో ఆర్థిక ప్రణాళిక ఎంతో ముఖ్యమన్నారు. పొదుపు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బం దులు లేకుండా ఉండవచ్చు అన్నారు. సుకన్య సమృద్ధి పథకం, ఎడ్యుకేషన్ లోన్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉం డాలన్నారు. సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. గుర్తు తెలి యని వ్యక్తుల ఫోన్ లకు స్పందించవద్దని, ఎవరికి ఓటీపీలు చెప్పవద్దని తెలిపారు. విద్యా ర్థులు వారి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్ వాడుతున్న క్రమంలో చాలా జాగ్రత్తలు వహించాలని సూ చించారు. అవగాహన తోనే సైబర్ మోసాలు అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్య క్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్యాంసుందర్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చేపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కట్టెబోయిన విజయ్ కుమార్ యాదవ్



**గుర్రంపోడు :ఫిబ్రవరి 19,**
:పోలీస్ ఆడిటోరియం కన్వెన్షన్ నందు నాగార్జున సాగర్ నియోజ కవర్గం గుర్రంపోడ్ మం డలం చేపూర్ గ్రామ వాస్తవ్యులు జాన పాటి వెంకటయ్య - మంగమ్మ కుమారుడు నాగ రాజు యాదవ్ - ప్రత్యూష గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ గుర్రంపోడ్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జానపాటి శంకర్ యాదవ్ వీరితో పాటు జానపాటి శ్రీనివాసులు యాదవ్, పుట్టపాక యాదయ్య యాదవ్, కిలారి మారయ్య యాదవ్, జానపాటి సోమయ్య యాదవ్, కట్టెబోయిన అఖిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ ప్రథమ సెమిస్టర్ ఫలితాల్లో కేఈసీ విద్యార్థుల విజయ దుందుభి




**కుప్పం ఫిబ్రవరి 19:**
బిటెక్ ప్రథమ సెమిస్టర్ ఫలితాల్లో కుప్పం ఇంజనీరింగ్ కళా శాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.స్వయం ప్రతిపత్తి కలిగిన కేఈసి ఈ ఫలితాలను బుధవారం విడుదల చేసింది. అటానమస్ హెూ దాలో జనవరిలో నిర్వహించిన ప్రథమ సెమిస్టర్ ఫలితాలను బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, జేఎన్టీయూ పరీక్షల విభాగం పరిశీలకులు ప్రొఫెసర్ డాక్టర్ బి బి చిత్ర, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, హ్యూమనటిస్, సైన్సెస్ విభాగాధిపతి మాధవన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సోమ సుందరం లు ఫలితాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ తమ కళాశాల అటానమస్ హెూదాలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కళాశాలలోని వనరులను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. సెమిస్టర్ లో బిటెక్ సి ఈ సివిద్యార్థులు సుమిత్ర, జాహ్నవి పద్మప్రియ, మనోజ్ కుమార్ లు అత్యంత ప్రతిభ కనబరిచారు. వీరిని చైర్మన్ నాగరాజు తో పాటు వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సీఈవో సాగర్ రాజు, విభాగాల అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ



**ఓదెల : ఫిబ్రవరి 19 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో,హిందుసామ్రాట్ యోధుడు ఛత్రపతి శివాజీ, 395 వ జయంతి సందర్భంగా పొత్క పల్లి గ్రామంలో పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వ ర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వారి విగ్రహాన్నికి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో శనిగా రపు రమేష్, సొల్లు రంజిత్, చెర్లపెల్లి రాజు, శనిగారపు రవీందర్,పుప్పాల రమేష్, రెడ్డి శంకర్, వాసం పైడి, సత్యం,వీరస్వామి, శేఖర్, వెంక టేష్,పుల్లూరి కిషోర్, సాయి,భీ మేష్,శ్రీని వాస్,రాజేష్, అక్షయ్,లక్ష్మణ్ ,కిరణ్,రాజు, నరేష్, అం జి,రవికిరన్ ,శివ,భిక్షపతి,రామకృష్ణ, థామస్, తదితరులు యువకులు నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు మందులు కొట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**ఓదెల : ఫిబ్రవరి 19 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుండ్లపల్లి గ్రామంలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో రైతులు మం దులు కొట్టేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఏ ఈ ఓ అనిల్ రెడ్డి, కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రాగం మల్లేష్, కంపెనీ డీలర్ రాజ్, కుమార్ రెడ్డి, పాలోజు విజయ్ కుమార్, ఇటికాల సంతోష్, గుమ్మడి సంతోష్, భూత గడ్డ సంపత్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

# నర్సంపేటలో ఘనంగా చత్రపతి శివాజీ 395వ జయంతి ఉత్సవాలు



**నర్సంపేట: 19 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,నర్సంపేట కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, చత్రపతి శివాజీ యువదల్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ రక్షకుడు, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి (ఫిబ్రవరి 19)న వేడుకలను ఘనంగా నిర్వహించారు.శివాజీ నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఘనంగా పుష్పాలతో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మరియు నర్సంపేట ఉపాధ్యక్షులు రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మగారు మాట్లాడుతూ: ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచిన నిజమైన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ తన తల్లి, తన గురువు నడిపిన బాటలో భరతమాత కోసం హైందవ ధర్మ రక్షణ కోసం చివరి కంట పోరాడిన హిందూ ధర్మస్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని చెప్పారు ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు పుట్టిన రోజుల సందర్భంగా కేకులు కాదు బాకులతో యుద్ధనీతి నేర్పే విధంగా హిందూ ధర్మరక్షణకు కంకణబద్దులు అవ్వాలని ప్రతి తల్లి తండ్రి పిల్లలకు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రని తెలియచేసి ప్రతి ఒక్కరిని శివాజీ మహారాజ్ లా తీర్చిదిద్దలని పిలుపునిచ్చారు.ఇలా ప్రతి ఇంటిలో ఒక శివాజీ మహారాజ్ ఒక శంబాజీ మహారాజులు తయారయ్యే విధంగా సినిమాలు కానీ నాటక రంగాలలో మరియు పాఠ్యపుస్తకాలలో వీరి చరిత్రలను తెలిపే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, దీనిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ భాషబోయిన వెంకటేష్, నర్సంపేట విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, చరణ్ ప్రేమ్, శివ గణేష్, ఏబీవీపీ కార్యకర్తలు ప్రణయ్, ప్రదీప్, రాకేష్, ఛత్రపతి శివాజీ యువ దళ్ కార్యకర్తలు దుర్గ, సాయి, ప్రవీణ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపై ఇంత తొందరగా వ్యతిరేకత వస్తుందనుకోలేదు కేసీఆర్



**హైదరాబాద్ : ఫిబ్రవరి 19,**
:ప్రజలు సంక్షేమ పథకాలను చూసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లేశారని కేసీఆర్ అన్నారు. ఈ సీఎంపై ప్రజల్లో ఇంత తొందరగా వ్యతిరేకత వస్తుందనుకోలేదని చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. తెలంగాణ మళ్లీ వెనక్కి వెళ్లిపోతోందని పార్టీ నేతలతో అన్నారు. నెలకు ఒక్కో అంశంపై పోరాటం చేయాలని సూచించారు.

# మార్చి 1 నుంచి మంత్రాలయంలో గురు వైభవోత్సవాలు



**మంత్రాలయం :ఫిబ్రవరి 19,**ఏపీలో మార్చి 1 నుంచి 6వ తేదీ వరకు మంత్రాలయంలో గురు వైభవోత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీమఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేశ్ జోషి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేశ్ కోణాపూర్ మంగళవారం తెలిపారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో మార్చి 1న ఊంజల మండపంలో రాఘవేంద్ర స్వామి 404వ పాదుకా పట్టాభిషేక మహోత్సవం, 6న రాఘవేంద్రస్వామి 430వ జయంతి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మెదక్ జిల్లా :**హిందూ రాజ్యాన్ని దశ దిశల వ్యాపింపజేసిన గొప్ప పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు,జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హాజరై చత్రపతి శివాజీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,చరిత్రలో గొప్ప జాతీయవాదిగా..హిందూ ధర్మ రక్షకుడిగా నిలిచాడన్నారు, శివాజి కి మహిళలంటే అపారమైన గౌరవం అని, నేటి యూవత చత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# బస్సు లో ప్రయాణిస్తూ వ్యక్తి మృతి



**శ్రీకాళహస్తి :** బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుకు గురై మృతి చెందిన అయ్యప్ప 45 శ్రీకాళ హస్తి నుండి తడ వెళుతున్న కాళహస్తి ఆర్టిసి డిపో బస్సు ఎక్కిన అయ్యప్ప కాళహస్తి నుండి చెన్నై వెళుతున్న బస్... మృతుడు తడ కు టికెట్ తీసు కొని ప్రయాణిస్తున్న సందర్భంగా బి.ఎన్ కండ్రిగ కరాణి మిట్ట వద్ద ఒక్క సారిగా గుండే పోటుకు గురై అయ్యప్ప ప్రయాణిస్తున్న బస్సులోని మృతి చెందడం జరిగింది, మృతుడు అయ్యప్ప కాళహస్తి మండలం మాద మాల దళిత వాడ అని ఆధార్ లో ఉంది..సమాచారం అందుకున్న వరదయ్యపాలెం పోలీసులు హుటాహుటిన వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొని వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# 50 టన్నుల ఇసుక డప్పును స్వాధీనం చేసుకున్న పోలీసులు



**కుకునూరు :** అక్రమంగా ఇసుకను డంపు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కుకునూరు పల్లి పోలీసులు అక్రమ డంపును స్వాధీనం చేసుకొని నిందితుని అదుపులోకి తీసుకున్నారు, ఈ సంఘటన వెలికట్ట గ్రామ శివారులో రమేష్ అనే వ్యక్తి రహస్య ప్రదేశాల్లో అక్రమంగా ఇసుకను డంపు చేస్తూ ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు.నమ్మ దిగిన సమాచార మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి 50 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో పేకాట గంజాయి తదితర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. అనుమతులు లేకుండా ఇసుకను మట్టిని మొరం రేషన్ బియ్యాన్ని రవాణా చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# పదవ తరగతి అంతర్గత మార్కుల మూల్యాకనం పరిశీలించిన విద్యాధికారులు



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 19 :**మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని కరీం నగర్ ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి అంతర్గత మార్కుల మూల్యాంకన పత్రాలను పరిశీలించిన మండల విద్యాధికారులు. వచ్చే నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థుల అంతర్గత మూల్యాంకణం కోసం జిల్లా అధికారుల ఆదేశాలతో రెడ్డి పల్లి గజెటెడ్ హెచ్ ఏం గంగ బాయి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధనుంజయ్, రాజులు,విద్యార్ధుల మార్కుల జాబితాను పారశీలించారు, అనంతరం విద్యార్థులను అభినందించారు ఈ కార్య క్రమంలో కరీం నగర్ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు గంగారావు, ఉపాధ్యాయులు జగన్ లాల్,పెంటగౌడ్,విజేందర్ రెడ్డీ,కృష్ణమూర్తి, సంధ్యా రాణి, సునీత, వాణి తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ ని గెలిపించండి

### బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్



**/సిద్దిపేట అర్బన్ 19 ,బుధవారం:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో జరిగిన పార్టీ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బలపరచాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గతంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసి ఎంతోమంది పేద విద్యార్థులకు నిరుద్యో గులకు బాసటగా నిలిచి నిరుద్యోగుల పక్షపాతిగా ఉన్న ప్రసన్న కృష్ణ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని ఈ సంద ర్భంగా ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు శ్రీరామ్ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి, జక్కుల వెంకట్, జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, జిల్లా కార్యదర్శి కొండనోళ్ళ నరేష్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ,దుబ్బాక నియోజ కవర్గ అధ్యక్షుడు పోతారం రాజు, సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్ పంగా బాబు, మొండి కరుణాకర్, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు కర్రె హరికిరణ్, జరిపోతుల రవీందర్ స్థానిక బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# దళితులకు బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూ పోరాటం తప్పదు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు



**నేరేడుచర్ల :**దళితులు బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూ పోరాటం తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు.

నేరేడుచర్ల మండలం ఫత్తె పురం గ్రామంలో దళితులకు బహుజనులకు గత 70 సంవత్సరాల క్రితం ఆనాటి సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా ఇండ్ల స్థలాల కోసం పేదల సేద్యం కొరకు దానం చేసిన భూమిని తిరిగి బలవంతంగా తీసుకోవాలని చూడడం సరి సరైన పద్ధతి కాదని అన్నారు. బుధవారం పత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 258, 249 లో నిర్మించిన ఇండ్లను తిరిగి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రెండు సర్వే నెంబర్లలో దళితులకు 150 మంది ఇండ్లు నిర్మించి 70 సంవత్సరాలు అవుతుందని గత ప్రభుత్వాలు అనగా 1986 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వంలో 70 ఇండ్లు నిర్మించారని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను 80 నిర్మించి ఇచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు వారు నివాసం ఉంటూ గ్రామపంచాయతీ రికార్డులలో దళితులు, బహుజనులు ఇంటి పనులు కడుతున్నారని, కరెంటు మీటర్లు ఉన్నాయని అన్నారు. ఈ 70 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల కేటాయించి సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు నిర్మించారని అన్నారు. అంతేకాకుండా రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఒక ప్రైమరీ స్కూలు, రామాలయం, వాటర్ ట్యాంకులు ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ రికార్డులలో దళితుల బీసీల పేర్ల మీద రికార్డులో నమోదయ్యాయిని ఇక్కడ నివాసం ఉంటున్న వారు నిరుపేద దళితులని భూమిలేని నిరుపేదలన్నారు. 258 సర్వేనెంబర్ లో 18 ఎకరాల 14 గుంటల భూమి మరియ249 సర్వే నెంబర్లు రెండు ఎకరాల భూమి ఫత్తేపురం గ్రామ వాసి అయిన ధార కేశవరావు మనమరాలు ప్రమీలమ్మ సంజీవమ్మ అందరూ కలిసి సుమారు 27 ఎకరాల భూమిని నిరుపేద దళితులకు బహుజనలకు ఇళ్ల స్థలాలకు, సాగుభూములకు దానం చేశారన్నారు. అప్పుడు దానం చేసిన భూమిని నేడు ఆయన కుమారుడు రాధాకృష్ణ దళిత బహుజనులకు నోటీసులు ఇప్పించడం సరైన చర్య కాదని అధికారులు స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. దళితులకు అన్యాయం చేయాలని చూస్తే మరో సాయుధ పోరాటం భూ పోరాటం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వెంటనే ఈ చర్యలను మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు మండల నాయకులు మచ్చ సోమయ్య ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్ మడుపు దేవయ్య, సిరికొండ శ్రీను, బొమ్మ కంటి సైదులు, ఆరే వెంకయ్య ,మచ్చ బిక్షం, కొప్పుల మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, కళావతి, సత్యం, మత్సభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు





**/శ్రీకాళహస్తి మండలం:** అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలుశ్రీకాళహస్తి పట్టణం లో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించా రు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్,భజరంగ్ దళ్,అఖిల భారత విద్యార్థి పరిషత్,పుర ప్రము ఖులు మరియు వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థిలు, ప్రయివేటు స్కూల్ పిల్లలు, బాయ్స్ హై స్కూల్ ఎన్.సీ.సీ. పిల్లలందరూ కలసి భారీ ఎత్తున ర్యాలీగా స్థానిక బెరువారి మండపం నుంచి బయలుదేరి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఊరేగింపుగా నాలుగు మాడ వీధులలో ప్రదర్శ చేస్తూ ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ జై, భారత మాతకీ జై అంటూ, నినాదాలు చేస్తూ కోలాహలంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు నాలుగు మాడా వీధు ల్లో ఊరేగుతూ విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మరియు భరణి కృష్ణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భం గా కోలా ఆనంద్ మాట్లాడుతూ " దేశ ధర్మ పరిరక్షణ కోసం ఆనాడు ఛత్రపతి శివాజీ ఐతే ఈ రోజులలో నరేంద్ర మోదీ అసంపూర్ణంగా మిగిపోయిన వాటిని ఇప్పుడు నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భారతదేశాన్ని 2047 కి ప్రపంచంలో అత్యంత శక్తవంతమైన దేశంగా అవతరించే దిశగా ఇప్పటి నరేంద్ర మోదీ సంకల్పమని కోలా ఆనంద్ వెల్లడించారు. ఛత్రపతి శివాజీ ఆశ యాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో కొనసాగించాలనే ఉద్దేశ్యంతో నే యావత్ ప్రపంచ హిందూ బంధువులందరూ వారి జయంతి వేడుకలను జరుపుకుంటున్నారు. వారు హిందూ ధర్మ పరిర క్షణకు చేసిన సేవలు మరువలేనివి అని కోలా ఆనంద్ అన్నారు. ఈ కార్య క్రమం లో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్, భజరంగ్ దళ్, భారతీయ జనతా పార్టీ నాయకులు భరణి కృష్ణ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,బాల సుబ్రహ్మణ్యం,కె. సుబ్రమణ్యం రెడ్డి, సురేష్,సుబ్రమణ్యం, దొరబాబు, ఎస్వీ రమణ, మండల అధ్యక్షలు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, బాగీర్తీ వెంకటేష్,సొట్ట సుకుమార్, శ్రీపురం సుధాకర్, కొండేటి గోపాల్, ఎల్. గోపాల్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ, కనపర్తి రవి తేజ, కటికం చెందు రాయల్, భరత్ నాయుడు, యుగంధర్, యతీష్, సింగమాల కుమార్, బిందు కుమార్, డిల్లీ, సిద్దూ శ్రీనివాస్, చైతన్య, గిరిధర్ సాయి, నాని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మోర్గి ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక తరగతులు ఏది?

**/ నారాయణఖేడ్:నాగల్ గిద్ధ, ఫిబ్రవరి13 :** ప్రభుత్వ బడిలో చదువుతున్న పిల్లలందరూ బీద కుటుంబాలకు చెందిన వారే అనేది జగమెరిగిన సత్యం నాగల్ గిద్ద మండలం మోర్గి ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉద యం 8 గంటలకు ప్రత్యేక తరగతులు ప్రారంభం కావలసి ఉన్న ది విద్యార్థులు సమయపాలన స్కూల్ కు వచ్చిన ఉపాధ్యాయులు మాత్రం 8:30 నుంచి 9 గంటల వరకు పాఠశాలకు వస్తున్నారని వపోతున్నారు తమ పిల్లలు హడావుడిగా రెడీ చేసి స్కూల్ పంపిస్తుంటే టీచర్లు మాత్రం ఆలస్యంగా రావడం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు మరోవైపు ప్రభుత్వం ప్రత్యేక ఆదేశం 10 వ తరగతి విద్యార్థులకు సాయంత్రం 4 గంటలకే ప్రత్యేక తరగతి నిర్వహించవలసిన ప్రత్యేక తరగతి మొరిగిలో మాత్రం 3 గంటలకే ప్రారంభమవుతున్నాయని విద్యా ర్థులు తెలిపారు సాయంత్రం 4 గంటలకు విద్యార్థులకు ఇంటికి పంపిస్తున్నారు అని విద్యార్థులు తెలిపారు ప్రిన్సిపల్ సువర్ణకు వివరణ కోరగా బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు 4 గంటలకే స్నాక్స్ అందించి ఇంటికి పంపిస్తున్నామని అన్నారు ఉన్న మోర్గీ గ్రామంలో 25 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు వారికి కూడా 4 గంటలకే పంపిస్తున్నారని ఉపాధ్యాయు లు కూడా వెళ్తున్నారని విద్యార్థులు తెలిపారు విద్యార్థులకు పరీక్ష దగ్గర పడుతున్న సమయంలో ప్రిన్సిపల్ విద్యార్థుల ఆకాంక్ష నెరవేర్చడం లేదు అంటున్నారు పాఠశాల ఉన్న గ్రామంలో విద్యార్థులు 25 మంది ఉన్న ప్రత్యేక తరగతులు నిర్వహించడం లేదని విద్యార్థులు తెలిపారు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక తరగతులు జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రు లు కోరుచున్నారు.



# శివాజీ జయంతి వేడుకలు

## నారాయణఖేడ్ లో

**చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్**



**నారాయణఖేడ్:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం నారాయణఖేడ్‌లోని శివాజీ చౌక్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ పుష్పాంజలి అర్పించారు . ఈ సందర్భంగా న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ దేశానికే గర్వకారణమని కొనియాడారు, భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మజహర్, అబ్దుల్ జబార్, అమీర్ ఖాన్, షేక్ అంజద్, ఇమ్రాన్, అమీర్ ఖాన్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగంలో అభివృద్ధి చెందాలి

**వడ్ల నవీన్ కుమార్**



**చేగుంట ఫిబ్రవరి 19 :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని మక్కారాజ్ పేట్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన వై జంక్షన్ ఫ్యామిలీ దాబా ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, కొండి శ్రీనివాస్, ఢాబా హెూనార్ గోగు లోత్ రవి పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా



**కొండపాక మండల్ :**ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పలు గ్రామాలతో పాటు హిందూ వాహిని, ఆరెకుల సంక్షేమ సంఘ సభ్యులు దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, వెలికట్ట, ఆరేపల్లి,రవీందర్ నగర్ గ్రామాలలో ని పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి, దుద్దెడ బస్టాండ్ వద్ద, అంకిరెడ్డి పల్లి గ్రామంలో ఉన్న శివాజీ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి,పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మన దేశంపై దండయాత్ర చేసిన మొఘల్ లను గడగడలాడించిన యోధుడు,మరాఠా వీరుడు చత్రపతి శివాజీ అని కొనియా డారు, హిందూ ధర్మాన్ని ఆచార సాంప్రదాయాలనుకాపాడిన దీశాలి, సనాతన ధర్మ రక్షకుడు హిందూ సామ్రాట్, గెరిల్లా యుద్ధ నిపుణుడు ఛత్రపతి శివాజీ అంటూ ఆయన ఘన చరిత్రని మనతో పాటు మన పిల్లలకి కూడా చిన్న వయసు నుండే తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ఆడపడుచులు, ఆరె కుల సంఘ సభ్యులు, హిందూ వాహిని సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**/ తిరుమలగిరి:** తాటిపాముల గ్రామంలో ఛత్రపతి శివాజీ యూవసేన యూత్ ఆధ్వర్యంలోఛత్రపతి శివాజీ గారి జన్మదిన సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేయడం ఆ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ ఉపాధ్యక్షులు , కారుపోతుల మధు గారు,యూత్ జెండా ను ఆవిష్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు అలాగే, అందులో పాల్గొన్నావారు అధ్యక్షులు,రేగుల అనిల్, కార్యదర్శిగా,రాంపల్లి నవీన్ ఇట్టబోయిన కుమార్, కారుపోతుల నరేష్,ఇట్టబోయిన గణేష్,కారుపోతుల యకన్న బీసు ఉదయ్, సందీప్, ఉమేష్,ఉదయ్,ప్రధానోపాధ్యాయులు గారు విద్యార్థిని విద్యార్థులు తాటిపాముల గ్రామ పెద్దలు. యూవజన సంఘాలు యూత్ సబ్యులు పల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యల పరిష్కారం



**డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి**



**కొండపాక మండల్:** ఈనెల 27న జరిగే కరీం నగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో వేరే పార్టీకి అడిగే నైతిక హక్కు లేదని మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పట్టభద్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టుబద్రులు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి ఊటూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ మెదక్ అదిలాబా ద్ నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తేనే అన్ని విధా ల మేలు జరుగుతుందన్నారు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భా రీ మెజారిటీతో నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పట్టబ ధులపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎక్స్ ఎమ్మెల్యే తూము కుంట నర్సారెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, కొండపాక మండల ఎక్స్ ఎంపీపీ కనుక రాములు వివిధ గ్రామాల నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన

**చేగుంట ఫిబ్రవరి 19 :**ఇటీవల కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు ,యువత కు జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాంబాబు అవగాహన కల్పించారు. బుధ వారం మండలంలోని వడియారం గ్రామం లో విద్యార్థులకు, యూవతి, యూవకులకు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు బాధితులు వుంటున్నారని దీనిని నివారించేందుకే విద్యార్థులను, యూవతి, యూవకులకు చైతన్యపరచాలని లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టి నట్లు



తెలిపారు. ముఖ్య%శీ%గా ప్రస్తుత కాలంలో ఎక్కువ గా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగు తుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివ రించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరని, డిజి టల్ అరెస్టు కాల్స్ వస్తే www. cybercrime. gov.in, సైబ ర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపా రు.ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏఎస్సై రాంబాబు, కానిస్టేబుల్ విద్యార్థులు, యూవతి యూవకులు పాల్గొన్నారు

# ఛత్రపతి స్ఫూర్తితో అంతరాలు లేని సమాజంకై కృషి చేయాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**నేరేడుచర్ల :** మత సామరస్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ ని స్మరించుకొని ఆయన ఆశయాలు, లక్ష్యాల కోసమే పోరాడుదామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ 395వ జయంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. చత్రపతి శివాజీ 395 వ జయం తి హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో నిర్వహించిన సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర సహా య కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణలు సంయుక్తంగా మాట్లాడు తూ మహారాష్ట్రలో 16వ శతాబ్దంలో ఉన్న వైదిక, బ్రాహ్మణీయ ఆధిపత్య కులాలు మాత్రమే రాజ్యాన్ని పరిపాలించాలి, శూద్రులు రాజ్యానికి పరిపాలించడానికి వీలు లేదు అనే సంస్కృతిని ధిక్కరి



స్తూ పిష్వాలా వ్యతిరేకంగా మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన శూద్ర కులాల, కార్మిక వర్గం ప్రజల ప్రతినిధి చత్రప తి శివాజీ అని వారు అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక ముందు సిద్ధించిన తర్వాత కొంతమంది బ్రాహ్మణీయ భావజాలం కలిగిన రాజకీయ నాయకులు, పార్టీలు శివాజీని హిందూ ధర్మాన్ని, మతాన్ని ముస్లిం రాజుల నుంచి కాపాడిన వ్యక్తిగా ముస్లిం వ్యతిరేకిగా చరిత్రను వక్రీకరించారని ఆయన తెలిపారు. చత్రపతి సైన్యంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమానమైన ప్రాధాన్యం ఇచ్చేవారని దానిని అందరూ గుర్తించా లని అన్నారు. అదేవిధంగా శివాజీ తన రాజ్యంలో రైతుల సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ విధానాలను తీసుకువచ్చి దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర ఆయనకు ఉందని తెలిపారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత శివాజీని కొన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా బిజెపి ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ మత సంస్థలు ప్రజల ఓట్లు కొల్లగొట్టడానికి తప్పుడు సూత్రీకరణలు చేస్తున్నారని దానిని ప్రజలు గమనించాలన్నారు. జ్యోతిరావు పూలే,డాక్టర్ అంబేద్కర్, గోవింద్ పన్సారే లాంటి మహనీయులు శివాజీ వాస్తవ చరిత్రను తీసుకువచ్చే ప్రయత్నం చేశారని చత్ర పతి శివాజీ లక్ష్యాలు, శూద్ర కులాలకు రాజ్యాధికారం, రైతుల, కార్మికుల సంక్షేమం కోసమే ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు భాతరా జు నరసింహ, మధు అరుణ్ నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**నేరేడుచర్ల :**ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ప్రధాని కూడలిలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..శివాజీ మొగల్ ల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యా న్ని గెలిపించిన మరాఠ యోధుడని కొనియాడారు. ఛత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమని,యువత ప్రతి ఒక్కరూ శివాజీ జీవిత చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని నేటి భారతదేశంలో హిందువులపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కొనియా డారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి నాగిరెడ్డి,కాల్వ సైదులు, జింకల భాస్కర్,సరికొప్పుల నాగేశ్వరరావు,ఉప్పెల్లి ప్రవీణ్, కొణతం



నాగిరెడ్డి,ఎడవెల్లి అరుణ్,అంబటి నాగేశ్వరరావు, కాలం నాగయ్య,రాజేష్ రెడ్డి,శంకర్ రెడ్డి,వీరబాబు,తాళ్లూరి రమేష్, కాంపెల్లి నారాయణరెడ్డి,మోహన్ రెడ్డి,ఉరిముళ్ల రామ్మూర్తి,మెట్టు శ్రీను,శ్రీనివాసరెడ్డి,శేఖర్,నరి నాయక్,శ్రీకాంత్ పాల్గొన్నారు

# యువకులు చత్రపతి శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఏగుర్ల శ్రీనివాస్**

**మానకొండూర్ తేదీ 19 ఫిబ్రవరి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఏగుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 వ శతాబ్దం లో ముస్లిం ప్రభువులైన ఆదిల్షా, ఔరంగజేబు నుండి హిందూ సమాజాన్ని కాపాడిన మహెూన్నతమైన వ్యక్తి ఛత్రపతి శివాజీ అన్నారు. చత్రపతి శివాజీ గురువు అయిన సమర్థ రామదాసు యుద్ధ నైపుణ్యాలను, ఆర్థిక శాస్త్రం,రాజనీతి శాస్త్రం, పరిపాలన శాస్త్రం అనేక విషయాలను నేర్పించారు అన్నారు. శివాజీ తల్లి




అయిన జిజియా మాత రామాయణం మహాభారతం లోని విషయాలను నేర్పించేది అన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు, గురువులు, యువకులు చత్రపతి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భజరంగ్ దళ్ మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని అంజన్న మహేష్, కిషన్,నాగరాజు,మామిడి రాజు,గడ్డం రవీందర్ రెడ్డి,నారెడ్డి కిషోర్,సంతు,మ్యాకల మల్లేశం,దుద్దెడ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి** మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం దీనబంధు కాలనీ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు.బీజేపీ సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్,నరేందర్ రెడ్డి,రేపన్ రాజు,ఎత్తరి రమేష్,రాజు ముదిరాజ్,బాలు,నర్సింగరావు,దేవుని గారి లక్ష్మణ్,అభిషేక్, నరసింహచారి,మురళి,భాస్కర్ రెడ్డి,ఎం.మహేందర్ నాయక్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణకు, హిందూ సామ్రాజ్య విస్తరణకు ఛత్రపతి శివాజీ ఎనలేని పోరాటం చేశారన్నారు. చత్రపతి శివాజీ ధైర్యసాహసాలు, తెగువతో వీరోచిత పోరాటం చేసి మొగల్ సామ్రాజ్యాన్ని గజగజ వణికించారని పేర్కొన్నారు.హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు శివాజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని వారు కొనియాడారు. ప్రతిఒక్కరూ శివాజీ ఆశయ సాధనకు పాటుపడాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, చత్రపతి శివాజీ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన వేడుకలు



**(మేడ్చల్ డిస్టిక్) :** బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినము సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నివాసం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు పర్యాయాలుగా కూకట్పల్లి నియోజకవర్గం లో ప్రజలు మనసు గెలిచి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని నిత్యం ప్రజల గురించి ఆలోచించే గొప్ప నాయకుడని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి ,శ్యామల రాజు, సురేష్ రెడ్డి, రాజేష్ రాయ్,నాగేశ్వరరావు, హనుమంత్ రావు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకులు,అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

### వేడుకలు పాల్గొన్న గ్రామ నాయకులు





**పూడూరు మండల్ ఫిబ్రవరి 20 :** పూడూరు మండలం పరిధిలో కంకల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి గ్రామంలో బైక్ ర్యాలీ తీయడం జరిగింది చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర నుంచి వీరభద్ర స్వామి ఆలయం వరకు గ్రామం మొత్తం ర్యాలీ తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు యువకులు హిందూ బంధువులందరూ పాల్గొనడం జరిగింది

# ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న

## స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**పూడూరు మండల ఫిబ్రవరి 19 :** పూడూరు మండల పరిధిలో సోమను గుర్తి గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దైవం పట్ల ప్రతి ఒక్కరికి సాను కూలంగా ఉండే విధంగా ఉండాలని చెప్తున్నారు మీ గ్రామంలో స్వామివారి కటాక్షం ఇప్పుడు ఉండాలని అందరూ సిరిసంపద లతో తులతూగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పెంటయ్య శ్రీనివాస్ వికారా



బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పూడూరు మండల్ సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి పూడూరు మండల వర్కింగ్



ప్రెసిడెంట్ భాస్కర్ గ్రామ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి ప్రవీణ్ కుమార్ గ్రామ సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది

# పరిగి లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 19 పరిగి :** నియోజకవర్గం వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతి నిధులు, నాయకులు, ప్రజలు శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వివిధ మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో శాంతియుత ర్యాలీలో నిర్వహించారు. ఈ జయంతి ని పురస్కరించుకొని పలువురు మాట్లాడుతూ 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరంలో పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియా బాయి దంపతులకు జన్మించాడు.వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం చేసుకునే భోస్లే కులానికి చందినవారు.శివాజీ తల్లి జిజియాబాయి యాదవ క్షత్రియ వంశమునకు చెందిన ఆడ పడుచు.దేవగిరి మరాఠా యాదవ రాజుల వంశము శివాజీకి ముందు పుట్టిన అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై పార్వతి పేరు శివాజీకు పెట్టింది.షాహాజీ పూణేలో తన జాగీరు వ్యవహారాలను తన భార్యకు అప్పగించి యువకుడయిన శివాజీకి రాజనీతి వ్యవహారాలు నేర్పడానికి కొందరు ముఖ్య అనుచరులతో కలసి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి తాను బెంగుళూరు జాగీరుకు వెళ్ళాడు.శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసింది. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు. సకల విద్యలు తెలుసుకొన్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు చత్రపతి శివాజీ మహారాజ్,యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ





విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడన్నారు. సుదీర్ఘ యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసాడు.ఒకసారి శివాజీ సైనికాధికారి ఒక చిన్న ముస్లిం రాజును ఓడించి అతడి అందమయిన కోడలును తీసుకొచ్చి శివాజీ ముందు ప్రవేశ పెట్టాడు. శివాజీ ఆమెతో "నా తల్లి కూడా మీ అంత అందమయి నది అయిఉంటే నేను కూడా అందంగా ఉండేవాడిని" అంటూ ఆమెను తల్లిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించాడు. శివాజీ లౌకిక పాలకుడు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకు నేవాడు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్ప టికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించ బడ్డారు.అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు. మనువాదం అమలులో లేదు.నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయ డం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారత దేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి.శివాజీ భవానిదేవి భక్తుడు. శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు. కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడొంతులు ముస్లిములు. ఎందరో ముస్లిములు ఉన్నత పదవులు నిర్వహించారు. హైదర్ ఆలీ ఆయుధాల విభాగానికి, ఇబ్రహీం ఖాన్ నావికాదళానికి, సిద్ది ఇబ్రహీం మందుగుండు విభాగానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారన్నారు.రాజుల మధ్య జరిగిన యుద్ధాన్ని మత ఘర్షణలుగా బ్రిటిష్ కాలంలో మొదలైన చరిత్ర రచన రాజుల మధ్య జరిగిన యుద్ధాన్ని హిందూ, ముస్లింల మధ్య మత గొడవ లుగా చిత్రీకరించింది. రాజకీయ ఉద్దేశాలతోనే శివాజీని ముస్లిం వ్యతిరేకిగా చిత్రీకరించారు. చాలా చరిత్ర పుస్తకాలు కూడా అదే ధోరణిలో వచ్చాయి.అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకు లు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దిర్సంపల్లి గ్రామంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

### అనుమతుల పేరిట ఇసుక అక్రమ రవాణా
### రాత్రింబవళ్లు ఇసుక తరలిస్తూ
### కాసులు దండుకుంటున్నారు
### అధికారులను సైతం మోసం చేసి
### అక్రమంగా ఇసుక తరలింపు
### అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట
### వేయాలంటున్న గ్రామస్తులు

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 19 :** అనుమతుల పేరుతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా పాఠశాల నిర్మాణాల పేరిట అనుమతులు పొంది దోమ వాగులో నుంచి పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం ట్రాక్టర్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు. అనుమతులు ఓచోట తీసుకొని మరోచోట ఇసుక తొవ్వి అక్రమంగా ఇతర గ్రామాలకు ఇసుక సరఫరా చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పొలాల దగ్గర భారీ మొత్తంగా నిలువ చేసుకుంటున్నారు.దీంతో పాటు రాత్రి సమయంలో మైనార్ పిల్లలతో ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ ఇసుక లోడుతో ట్రాక్టర్ల ను ర్యాష్‌గా నడపడంతో గ్రామస్తులు వాహనా దారులు బెంబేలెత్తుతున్నారు.

**అనుమతులు గోరంత తవ్వేది కొండంత**


వికారాబాద్ జిల్లా దోమ మండలం దిర్సంపల్లి గ్రామంలో పాఠశాల నిర్మాణానికై 15 ట్రిప్పులకు దోమ మండల రేవిన్యూ అధికారుల దగ్గర అనుమతులు పొంది.అనుమతుల ప్రకారం



పాఠశాలకు 15 ట్రిప్పుల ఇసుక వేయడం జరిగింది.అప్పటికి అపాకుండ అవే అనుమతులను అదునుగా చేసుకొని గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఇల్లు నిర్మించుకునే వారికి సుమారు 20 నుండి 30 ట్రిప్పుల వరకు తరలించడమే కాకుం డా ఇసుక తరలించే ట్రాక్టర్ యజమాన్యులు వారి పొలాల దగ్గర డ్రంపు చేసి ఉంచారు. అనుమతుల ప్రకారం పాఠశాలకు ఇసుక తరలించారు అయిపోయింది ఇతర గ్రామాలకు ఎందుకు తరలి స్తున్నారని పలువురు గ్రామస్తులు వారిని అడిగితే మాకు రెవిన్యూ అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారమే మేము ఉసుఖ తరలిస్తున్నామంటూ వారికి ముందుగా సమాధానం ఇచ్చినట్టు సమాచారం పలువురు ప్రజాప్రతినిధులతో చేతులు కలిపి అనుమతులు కొన్ని ట్రిప్పులకు తీసుకున్నా అనాధికా రికంగా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. ట్రాక్టర్ ఇసును 4 వేల నుంచి 5 వేలకు విక్రయిస్తున్నారు.

**వ్యవసాయ భూములు ఆగమవుతున్నాయి..**

ఇసుక మాఫియా రాత్రిపగలు తేడా లేకుండా ఇసుకను తరలి స్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని,



PROCEEDINGS OF THE TAHSILDAR & JOINT SUB-REGISTRAR
DOMA MANDAL
PRESENT : Sri.S.Purushotham

A/ 119/2025 Dt.19.02.2025

Sub:- SAND - Vikarabad District –Vikarbad Division – Doma Mandal – Dirsampally Village - Extraction and Transportation of sand from Dirsampally vagu of Dirsampally village of Doma (M) – Sand Permit Order for the Quantity of sand (10) Trips sand issuing with (02) Tractors infavour of Sri B Venkataiah, Gazetted Head Master, ZPHS Dirsampally Village - Orders – Issued.

Ref:- 1) A/o Sri B Venkataiah, Gazetted Head Master, ZPHS Dirsampally Village of Doma Mandal Dated:18.02.2025.
2) Report of the MPP Doma Mandal, Dated:18.02.2025.

*********

ORDER:

Through the reference 1st cited, Sri B Venkataiah, Gazetted Head Master, ZPHS Dirsampally Village of Doma Mandal has requested to permit sand (10) trips for repairing works of slab at Zilla Parishad High School, Dirsampally Village of Doma Mandal.

Further vide reference 2nd cited, Mandal Parishad Development Officer, Doma Mandal has requested to permission for (10) Tractors for repairing works of slab at Zilla Parishad High School Dirsampally Village of Doma Mandal.

In view of the above reference cited the permission is hereby granted for extraction and transportation of sand Trips of (10) of sand with (02) Tractors from the Dirsampally vagu of Doma Mandal repairing works of slab at ZPHS Dirsampally Village of Doma Mandal. The sand should be used for the purpose for which it is sanctioned only and permission is given for a period of (2) days i.e. 19.02.2025 to 20.02.2025 , in the following tractors and directed to transport between 08.00 AM to 4.00 PM

| Tractor Number | Trolly No. | Driver Name, Ph.No. | Name of reach Point |
|---|---|---|---|
| 1 | | 2 | 3 |
| AP 39TX1351 | AP28 AL9233 | Sri Kavali Ravi S/o Venkataiah,6303239054 | Dirsampally vagu |
| TS34T3885 | TS 34 T 3885 | Sri.Chakka Reddy S/o Ram Reddy. | |

The permission is valid for the above mentioned days only. If he does not lift sand with in prescribed period he/she has to lose/forgo the to the extent remained.

The above said Tractor will move Dirsampally Vagu to Zilla Parishad High School, Dirsampally Village of Doma Mandal. The sand should be used for the purpose for which it is sanctioned only.

TAHSILDAR
Doma Mandal, Vkd. Dist

Copy to,
Sri B Venkataiah, Gazetted Head Master, ZPHS Dirsampally Village

భూగర్భ జలాలు ఎండిపోయి నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటూ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఇసుక అ క్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులు, ప్రజా ప్రతి నిధులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తు లు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇట్టి అక్రమ రవన్న పై నిఘా పెట్టి క్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల రైతులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్ ను సవరించే వరకు సిపిఎం పోరాటం ఆగదు

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య

**పరిగి :** కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను వెంటనే సవరించాలని,బడ్జెట్ ను సవరిం చేంతవరకు ప్రజల పక్షాన ఉంటూ పోరాడుతామని పరిగి సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని అంబే ద్కర్ విగ్రహం ముందు నిరాశ కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకట య్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు పెట్టుబడ దారులపై విధించే పన్నును 22 శాతం నుంచి 15 శాతానికి తగ్గించారని,పేదలు మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వస్తువు లపై,నిత్యావసర ధరలు 200శాతం పెంచి పన్నులు విధిస్తున్నా రని విమర్శించారు సంపద సృష్టిస్తున్న ప్రజలు రైతులు కార్మికుల ను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు కేంద్రం అనుకూలం గా వ్యవహరిస్తుందన్నారు.పేద ప్రజల ద్వారా ఆదాయాన్ని పొంది వారి కోసం ఖర్చు చేయకుండా బడా కార్పొరేట్ శక్తులు పెట్టుబడి



దారీలకు రాయితీలు ఇస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని విమ ర్శించారు. దేశ ఆర్థిక అభివృద్ధి ముందుకు వెళ్లాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలని కొనుగోలు శక్తి పెరగాలంటే ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆ దిశగా బడ్జెట్ లో ఎటువంటి ప్రాతి పాదనలు లేవని అని అన్నారు.ప్రజలకు ఉపాధి కల్పించకుండా దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు.ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలలో ధనికులపై వారసత్వ పన్నును విధిస్తున్నారని మన దేశంలో ఎందుకు విధించడం లేదని ప్రశ్నిం చారు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఉపాధిని పెంచే ఉపాధి హామీ పథకానికి మాత్రం నిధులలో కోతలు విధిస్తున్నారని విమ ర్శించారు.కార్పొరేట్ అనుకూల ఈ బడ్జెట్ ను సవరించి విద్యా, వైద్యం గ్రామీణ ఉపాధి హామీ తదితర సంక్షేమ రంగాలకు నిధు ల కేటాయింపు పెంచేంతవరకు సిపిఎం పార్టీగా ప్రజలకు అండ గా నిలిచి పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండీ హబీబ్,సత్యయ్య,మహిపాల్ రెడ్డి,రఘురం, శేఖర్,మొగులయ్య,చెన్నారెడ్డి,మాంజిల్ నరేష్ పాల్గొన్నారు.

# ఇంకో రెండ్రోజుల్లో పాక్‌తో మ్యాచ్ ఈ పరిస్థితుల్లో

ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చేసింది. తొలి మ్యాచ్ జరుగుతోంది. గ్రూప్ ఏలో భాగంగా న్యూజిలాండ్‌తో తలపడుతోంది పాకిస్తాన్. కరాచీ స్టేడియం దీనికి వేదిక. టాస్ గెలిచిన పాకిస్తాన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. తొలి గేమ్ ఎలా ఉండబోతోందనేది ఉత్కంఠభరితంగా మారింది. పాకిస్తాన్ తన రెండో మ్యాచ్‌లో భారత్‌ను ఢీ కొట్టబోతోండటమే దీనికి ప్రధాన కారణం. భారత్‌ను ఎదుర్కొనాల్సి ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్ మీద పాకిస్తాన్ ఎలా ఆడుతుందనే విషయం మీదే అందరి దృష్టీ నిలిచింది.వచ్చే ఆదివారం



భారత్- పాకిస్తాన్ తలపడనున్నవిషయం తెలిసిందే. దుబాయ్ వేదికగా ఈ పోరు సాగనుంది. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా గత ఏడాది జూన్ 9వ తేదీన ఈ రెండు జట్లూ తలపడ్డాయి. ఆ తరువాత ఈ రెండు జట్లూ తలపడబోతోండటం ఇదే తొలిసారి. న్యూజిలాండ్‌పై గెలిచి బోణీ కొట్టాలనే పట్టుదలతో ఉంది పాకిస్తాన్ టీమ్.ఈ పరిస్థితుల్లో టీమిండియాలో జోష్ నింపే వార్త వెలువడింది. జట్టు వైస్ కేప్టెన్ శుభ్‌మన్ గిల్.. ప్రమోషన్ పొందాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లల్లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. టాప్ పొజీషన్‌లో నిలిచాడు. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న బాబర్ ఆజమ్.. దిగజారాడు. రెండో స్థానానికి చేరుకున్నాడు.ఇంగ్లాండ్‌తో ఇటీవలే ముగిసిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో గిల్ అద్భుతంగా ఆడటమే అతని ర్యాంకింగ్ మెరుగుపడటానికి కారణమైంది. ఈ మూడింట్లోనూ అతను చెలరేగాడు. మూడో వన్డేలో సెంచరీతో అదరగొట్టాడు. తొలి మ్యాచ్‌లో 87, రెండో దాంట్లో 60 పరుగులు చేశాడు. ఆ సిరీస్ మొత్తానికీ టాప్ స్కోరర్ అతనే. మొత్తం 259 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు గిల్.ఫలితంగా అతని పాయింట్లు భారీగా పెరిగాయి. 796 పాయింట్లతో అగ్రస్థానాన్ని అందుకున్నాడు. వన్డే ర్యాంకింగుల్లో అగ్రస్థానానికి చేరుకోవడం గిల్‌కు ఇదే తొలిసారి. ఒకరకంగా ఇన్ని పాయింట్లను సాధించడం కూడా ఫస్ట్ టైమే. 773 పాయింట్లతో పొజీషన్‌కు దిగజారాడు.

# బోణీ కొడితేనే పాకిస్తాన్‌కు బేరం తుదిజట్టులో

ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చేసింది. నేడు తొలి మ్యాచ్ జరుగనుంది. గ్రూప్ ఏలో భాగంగా ఈ ట్రోఫీకి ఆతిథ్యాన్ని ఇస్తోన్న పాకిస్తాన్‌తో న్యూజిలాండ్ తలపడబోతోంది. కరాచీ స్టేడియం దీనికి వేదిక. ఈ మధ్యాహ్నం 2:30 గంటలకు పోరు మొదలవుతుంది. మార్చి 9వ తేదీన ఫైనల్.భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడ నున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడ నున్నాయి. తొలి గేమ్ ఎలా ఉండబోతోందనేది ఉత్కంఠభరితంగా మారింది. పాకిస్తాన్ తన రెండో మ్యాచ్‌లో భారత్‌ను ఢీ కొట్టబోతోండటమే దీనికి ప్రధాన కారణం. టఫ్‌ఫెస్ట్ రైవల్ భారత్‌ను ఎదుర్కొనాల్సి ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్ మీద పాకిస్తాన్ ఎలా ఆడుతుందనే విషయం మీదే అందరి దృష్టీ నిలిచింది.వచ్చే ఆదివారం భారత్- పాకిస్తాన్ తలపడను న్నవిషయం తెలిసిందే. దుబాయ్ వేదికగా ఈ పోరు సాగనుంది. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా గత ఏడాది జూన్ 9వ తేదీన ఈ రెండు జట్లూ తలపడ్డాయి. ఆ తరువాత ఈ రెండు జట్లూ తలపడబోతోండటం ఇదే తొలిసారి.న్యూజిలాండ్‌పై గెలిచి బోణీ కొట్టాలనే పట్టుదలతో ఉంది పాకిస్తాన్ టీమ్. దీనికోసం మెరికల్లాంటి ప్లేయర్లను



తుదిజట్టులో చోటు కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ కమ్ కేప్టెన్ మహ్మద్ రిజ్వాన్, ఫకర్ జమాన్, మాజీ కేప్టెన్ బాబర్ ఆజమ్, షహీన్ షా అఫ్రిది, నసీమ్ షా.. వంటి బ్యాటర్లు, బౌలర్లతో బలంగా ఉందా జట్టు.తొలి మ్యాచ్ ఆడబోయే తొలి జట్టులో- మహ్మద్ రిజ్వాన్ (కేప్టెన్- వికెట్ కీపర్), ఫకర్ జమాన్, బాబర్ ఆజమ్, సవూద్ షకీల్, సల్మాన్ అలీ అఘా, ఖుష్దిల్ షా, తయ్యబ్ తాహిర్, షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా, అబ్రార్ అహ్మద్, మహ్మద్ హస్నైన్‌కు చోటు దక్కొచ్చు.న్యూజిలాండ్ తుదిజట్టులో- డెవాన్ కాన్వే, విల్ యంగ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ సాంట్నర్ (కేప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, నాథన్ స్మిత్, జాకబ్ డఫీ, విలియం ఓరూర్కీ ఆడే అవకాశాలు ఉన్నాయి.

# టాస్ గెలిచిన పాక్ బ్యాటింగ్ కు దిగిన కివీస్



కరాచీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభపు మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్, న్యూజి లాండ్ జట్లు తడపడుతున్నాయి.. నేటి మ్యాచ్ లో పాకిస్తాన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది.. నాలుగు ఓవర్లు ముగిసే నాటికి బ్లాక్ క్యాప్స్ 24 పరుగులు చేశారు. ఇక ఈ మ్యాచ్ లో . డిఫెండింగ్ ఛాంప్ పాకిస్తాన్ తమ హెూమ్ గ్రౌండ్స్‌లో ఆడుతుండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. పాక్‌ను వారి సొంత గడ్డపై ఓడించడం ఏ జట్టుకైన పెద్ద సవాలే. బ్యాటింగ్, బౌలింగ్ అన్ని విభా గాల్లో పాక్ టీమ్ పటిష్టంగా ఉంది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, మాజీ సారథి బాబర్ ఆజమ్, ఫఖర్ జమాన్, సౌద్ షకీల్, ఉస్మాన్ ఖాన్, తయ్యబ్ తాహీర్‌లతో కూడిన బ్యాటింగ్ ఆర్డర్ ఎలాంటి బౌలింగ్ లైనప్‌నైనా ఈజీగా చిత్తు చేయగలదు. అలాగే బౌలింగ్‌లో నసీమ్ షా, షాహిన్ షా అఫ్రిదీ, హరీస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్ లతో పాటు ఫహీమ్ అష్రఫ్, ఖుష్దిల్ షా, సల్మాన్ ఆఘా లాంటి ప్రమాదరకమైన ఆల్‌రౌండర్లు ఉండటం పాక్‌కు అదనపు బలం.ఇక న్యూజిలాండ్ విషయానికి వస్తే.. ఈ జట్టు కొద్దికాలంగా పెను సంచలనాలు సృష్టి స్తోంది. తమ సొంత మైదనాల్లోనే కాకుండా విదేశీ పర్యటనలలోనూ చిరస్మరణీయ విజ యాలు సాధిస్తూ ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపెడుతుంది. ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన త్రై పాక్షిక సిరీస్‌ను కూడా న్యూజిలాండ్ గెలుచుకుంది. ఫైన ల్లో ఆతిథ్య పాకిస్తాన్‌ను చిత్తు చేసి విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడిన కివీస్ పాకిస్తాన్‌ను రెండు సార్లు, దక్షిణాఫ్రికాను ఒక సారి ఓడిం చింది. ఇక ఈ జట్టులో స్టార్ ఆటగాళ్లకు కొదువేలేదు. బ్యాటిం గ్, బౌలింగ్ అన్ని విభాగాల్లో కివీస్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కాగా, ఆ జట్టు స్టార్ పేసర్ ఫెర్గ్యూసన్ గాయంతో చివరి నిమిషంలో ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అతడి స్థానంలో కైల్ జామిసన్ కివీస్ జట్టులో చేరాడు. మొత్తంగా ఇరుజట్లు ఈ మ్యాచ్‌లో తమ పూర్తి స్థాయి బలబలగాలతో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలో కూడా స్టార్ ఆటగాళ్లు ఉండటంతో ఈ మ్యాచ్ హెూరాహెూరీగా జరగడం ఖాయం.

# నష్టాలతో ప్రారంభమైన షేర్ మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:26 సమయానికి నిఫ్టీ 96 పాయింట్లు నష్టపోయి 22,852కు చేరింది. సెన్సెక్స్ 322 పాయింట్లు దిగజారి 75,653 వద్ద ట్రేడవుతోంది.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాల నడుమ సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి.ముఖ్యంగా ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం వంటి ప్రధాన షేర్లలో విక్రయాలు సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి.సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, టీసీఎస్, టెక్‌మహీంద్రా, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఎన్టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాల్లో కదలాడుతున్నాయి.

# ఈ జనరేషన్‌లో అతడే బెస్ట్ ప్లేయర్.. కుండబద్దలు కొట్టిన యువరాజ్



క్రికెట్‌లో బెస్ట్ ప్లేయర్ ఎవరు? అనేది ఎప్పటికీ ముగిసిపోని చర్చ. ఆ ఆటగాడు గొప్ప? అంటే ఆ ఆటగాడు గొప్ప? అంటూ ఫ్యాన్స్ నిత్యం గొడవపడుతుంటారు. అయితే ప్రతి తరంలో ఒకరిద్దరు క్రికెటర్లు మాత్రం అద్భుతమైన ఆటతీరుతో గేమ్‌పై చెరగని ముద్ర వేస్తారు. అలాంటి వాళ్లే బెస్ట్ అని సీనియర్ క్రికెటర్లు, ఎక్స్‌పర్ట్స్ మెచ్చుకుంటారు. ఇప్పుడు టీమిండియా లెజెండ్ యువరాజ్ సింగ్ కూడా ఓ ఆటగాడ్ని ఇలాగే ప్రశంసించాడు. ఈ జనరేషన్‌లో అతడే బెస్ట్ అంటూ పొగడ్తల వర్షం కురిపించాడు. మరి.. యువీ లాంటి దిగ్గజం నుంచి ప్రశంసలు అందుకున్న ఆ ప్లేయర్ ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..'ఈ జనరేషన్‌లో విరాట్ కోహ్లీ అత్యుత్తమ ఆటగాడు. అతడ్ని నేను కింగ్ కోహ్లీ అని పిలుస్తుంటా. చాలా ఏళ్ల పాటు అతడు మహావిరాట్‌గా కొనసాగాడు. కెరీర్‌ను గమనిస్తే.. 15 నుంచి 18 ఏళ్ల పాటు భీకర ఫామ్‌లో కొనసాగాడు. ఇది మామూలు విషయం కాదు. అతడి గ్రాఫ్ కూడా అదే రేంజ్‌లో ఉంది. ఈ తరంలో అన్ని ఫార్మాట్లలోనూ బెస్ట్ ప్లేయర్‌గా కోహ్లీని చెప్పొచ్చు. అతడికి పోటీనే లేదు' అని యువరాజ్ చెప్పుకొచ్చాడు. చాంపియన్స్ ట్రోఫీ ఆరంభం నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ చానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న యువీ.. కోహ్లీని మించినోడు లేడంటూ పొగడ్తల్లో ముంచెత్తాడు.చెమటలు కక్కుతూ..చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్‌కు చేరుకున్న విరాట్ కోహ్లీ నెట్ సెషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నాడు. కెరీర్ చరమాంకంలో ఉండటంతో మళ్లీ చాంపియన్స్ ట్రోఫీ ఆడే అవకాశం కనిపించడం లేదు.

అందుకే చివరి చాంపియన్స్ ట్రోఫీలో పరుగుల వరద పారించి టోర్నీని చిరస్మరణీయం చేసుకోవాలని కోహ్లీ భావిస్తున్నాడు. మైలురాళ్ల కంటే జట్టు విజయమే ధ్యేయంగా ఆడాలని అనుకుంటున్నాడట విరాట్. టీమ్ గెలుపు కోసం ఏం చేయడానికైనా వెనుకాడొద్దనే ఉద్దేశంతో గంటల కొద్దీ నెట్ సెషన్స్‌లో చెమటలు కక్కుతున్నాడని సమాచారం. ఈ తరుణంలో యువీ చేసిన వ్యాఖ్యలు అతడిలో మరింత కాన్ఫిడెన్స్ నింపుతాయని చెప్పొచ్చు.

# దిగొచ్చిన పాకిస్థాన్.. భారత్ అంటే ఫైరు అనుకుంటివా..

చాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందే పాకిస్థాన్‌కు ఘోర అవమానం చోటుచేసుకుంది. భారత్‌తో ఆడుకుందామని భావించిన దాయాది తాను తీసిన గోతిలో తానే పడింది. మెగా టోర్నీ స్టార్ట్ అవడానికి ముందు రీసెంట్‌గా కరాచీ స్టేడియంలో జరిగిన ఓ ఘటన వివాదానికి దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ మైదానంలో అన్ని దేశాల జెండాలను ప్రదర్శించి, ఒక్క భారత జెండాను ప్రదర్శించకపోవడంతో దాయాదిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో దిగొచ్చిన పాక్ క్రికెట్ బోర్డు.. దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

అంతకంతా అనుభవించాల్సిందే!పెద్ద పెట్టున విమర్శలు రావడంతో బుద్ధి తెచ్చుకున్న పాకిస్థాన్.. కరాచీ స్టేడియంలో తాజాగా భారత పతాకాన్ని ప్రదర్శించింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్స్.. భారత్ అంటే ఫైరు అనుకుంటివా.. కాదు, వైల్డ్ ఫైరు అని కామెంట్స్ చేస్తున్నారు. ఇండియాతో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందని వార్నింగ్ ఇస్తున్నారు. బోర్డర్‌లోనే కాదు.. క్రికెట్‌లోనూ భారత్‌తో పెట్టుకోవద్దని హెచ్చరిస్తున్నారు. మెగా టోర్నీలో ఇరు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లో పాక్‌కు పరాభవం తప్పదని.. అంతకంతా అనుభవించాల్సిందేనని చెబుతున్నారు. జెండా



ప్రదర్శించకపోవడం తర్వాత మళ్లీ దిద్దుబాటు చేయడం లాంటి పనులతో పీసీబీ పరువు పోగొట్టుకోవడం తప్ప సాధించిందేమీ లేదని దుయ్యబడుతున్నారు.ఏకంగా 12 వేల మందితో..భారత జెండా వివాదాన్ని పక్కనబెడితే.. పాక్‌లో మెగా టోర్నీ కోసం భారీగా సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. ఆ దేశంలో 29 ఏళ్ల తర్వాత జరుగుతున్న మేజర్ ఈవెంట్ కావడంతో అక్కడి ప్రభుత్వం ఆటగాళ్ల భద్రత, మ్యాచ్‌ల నిర్వహణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అన్ని మ్యాచులకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. టోర్నీలో పాల్గొనే అన్ని జట్లకు కలిపి 9 స్పెషల్ చాప్టర్ ఫ్లైట్స్ అందుబాటులోకి తీసుకొచ్చింది. మ్యాచులకు ఆతిథ్యం ఇస్తున్న కరాచీ, లాహోర్, రావల్పిండిలో 12 వేల మంది పోలీసులతో పహారాను ఏర్పాటు చేసిందని తెలుస్తోంది. సెక్యూరిటీ కోసం 18 మంది సీనియర్ ఆఫీసర్లు, 54 మంది డీఎస్పీలు, 135 మంది ఇన్‌స్పెక్టర్లు, 1200 మంది అప్పర్ సబ్‌ఆర్డినేట్లు, 10,556 మంది కానిస్టేబుల్స్, 200 మంది మహిళా పోలీసు అధికారులను నియమించారని సమాచారం.

# మరికాసేపట్లో ప్రారంభం కానున్న మినీ వరల్డ్ కప్ సంగ్రామం తొలి మ్యాచ్ లో పాక్ తో కివీస్ ఢీ

**కరాచీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు నేటి నుంచే పాకిస్తాన్ వేదికగా ఐసీసీ మెగా సమరం ఛాంపియన్స్ ట్రోఫీ 9వ ఎడిషన్ ప్రారంభమైంది. వన్డే ఫార్మాట్‌లో జరిగే ఈ మినీ వరల్డ్ కప్‌కు ఫుల్ క్రేజ్ ఉంది. నేడు మొదలయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (సీటీ)-2025 మార్చి 9న జరిగే ఫైనల్‌తో ముగియనుంది.2017లో చివరిసారి ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించారు. ఆ తర్వాత కోవిడ్, ఇతర కారణాలతో ఈ మెగా ఈవెంట్‌ను ఐసీసీ కొనసాగించలేక పోయింది. కానీ, ఇప్పుడు దాదాపు 8 ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించేందుకు అంత ర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి నడుం బిగించింది. ఈ మ్యాచ్ ఆతిథ్య హెూదాను డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్తాన్ దక్కించుకుంది. తొలి మ్యాచ్ అతిథ్య దేశం పాకిస్తాన్ బ్లాక్ క్యాప్స్ న్యూజీలాండ్ తో తలపడనుంది

ఇక ఈ మెగా టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్-ఎలో భారత్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపి యన్ పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఉన్నాయి. అలాగే గ్రూప్-బి లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, అఫ్గానిస్తాన్ జట్లు పోటీ పడుతు న్నాయి. గ్రూప్ దశలో అన్ని జట్లు తమ గ్రూప్‌లోని జట్లతో ఒకసారి తలపడతాయి. ఆ తర్వాత రెండు గ్రూపుల నుంచి తలో 2 జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.మ్యాచ్‌లు ఎక్కడ జరగనున్నాయి?2025 ఛాంపియన్స్ ట్రోఫీ




సమయంలో, మొత్తం 4 స్టేడియాలలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో పాకిస్తాన్ నుంచి 3 స్టేడియంలు, దుబాయ్ నుంచి 1 స్టేడియాన్ని ఎంపిక చేశారు. పాకిస్తాన్‌లో, కరాచీలోని నేషనల్ స్టేడియం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియం, రావల్పిండిలోని రావల్పిండి క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి. దుబాయ్‌లో, టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆడుతుంది. ఈ టోర్నమెంట్‌లో అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.టైటిల్ ఫేవరేట్ గా టీమ్ ఇండియా..కొద్ది కాలంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలు చేస్తున్న టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఛాంపియన్స్ ట్రోఫీ జరగగా.. అందులో భారత్ రెండు సార్లు విజేతగా నిలిచింది. ఇప్పుడు మూడో టైటిలే లక్ష్యంగా రోహిత్ సేన ఈ మెగా పోరుకు సిద్ధమైంది. మరోవైపు ఆస్ట్రేలియా కూడా రెండు సార్లు సీటీ టైటిళ్లను సొంతం చేసుకుంది. పాకిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలు కూడా చెరొక సారి విజేతగా నిలిచారు.టీం ఇండియా మ్యాచ్‌ల షెడ్యూల్..టీం ఇండియా ఈ నెల 20న తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత టీం ఇండియా తన రెండో మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగుతుంది. ఆ తర్వాత, గ్రూప్‌లో తన చివరి మ్యాచ్‌లో, మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడుతుంది. ఆ తరువాత సెమీ-ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి.న్యూజిల్యాండ్ తో పాక్ ఢీ..ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభపు మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్, న్యూజి లాండ్ జట్లు తడపడుతున్నాయి..ఇక ఈ మ్యాచ్ లో . డిఫెండింగ్ ఛాంప్ పాకిస్తాన్ తమ హెూమ్ గ్రౌండ్స్‌లో ఆడుతుండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. పాక్‌ను వారి సొంత గడ్డపై ఓడించడం ఏ జట్టుకైన పెద్ద సవాలే. బ్యాటింగ్, బౌలింగ్ అన్ని విభా గాల్లో పాక్ టీమ్ పటిష్టంగా ఉంది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, మాజీ సారథి బాబర్ ఆజమ్, ఫఖర్ జమాన్, సౌద్ షకీల్, ఉస్మాన్ ఖాన్, తయ్య బ్ తాహీర్‌లతో కూడిన బ్యాటింగ్ ఆర్డర్ ఎలాంటి బౌలింగ్ లైనప్‌నైనా ఈజీగా చిత్తు చేయగలదు. అలాగే బౌలింగ్‌లో నసీమ్ షా, షాహిన్ షా అఫ్రిదీ, హరీస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్ లతో పాక్‌కు అదనపు బలం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో మణిశర్మ రక్తదానం!

సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి.మెగాస్టార్ చిరంజీవి వెండితెరపై నటనతో అలరించడమే కాదు... ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆపన్నులను సైతం ఆదుకుంటూ ఉంటారు. దాని ద్వారా ఎంతోమందికి ప్రాణదానం చేస్తుంటారు. లక్షలాదిమంది అభిమానుల రక్తదానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ



జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి.తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.చిరంజీవి పిలుపును కర్తవ్యంగా భావించి ఈ మహత్కార్యంలో భాగమై రక్తదానం చేసిన మణిశర్మకు బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పాటలకు స్వరాలు కూర్చడమే కాదు.. మానవత్వానికి చిరునామాగా నిలవడమూ తెలుసునని మణిశర్మ నిరూపించారని కొనియాడారు.

# బేబీ జాన్ భలే ఆఫర్



వరుణ్ ధావన్ కీర్తి సురేశ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'బేబీ జాన్' గత డిసెంబర్‌లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అందుబాటులోకి వచ్చింది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాను చూడాలంటే రూ. 349 రెంట్ చెల్లించాల్సి ఉంది. కాని, బుధవారం నుంచి ఈ సినిమాను ఉచితంగా చూసే అవకాశం కల్పించింది అమెజాన్. హిందీ, తమిళ్, తెలుగుతోపాట్లు 9 భాషల్లో సబ్ టైటిల్స్‌తో ఈ సినిమాను చూడొచ్చు.కాలీస్ దర్శకత్వం వహించిన చిత్రమిది. 'బేబీ జాన్'తో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చింది కీర్తి సురేశ్. అందుకు కారణం సమంతే అని తెలిపింది. 'తెరి' సినిమాకు రీమేక్‌గా ఈ చిత్రం రూపొందింది. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సమంత నటించారు. దీన్ని రీమేక్ చేయాలని మేకర్స్ భావించినప్పుడు కీర్తిని తీసుకోవాలని సమంత సలహా ఇచ్చారట. అలా తనకు 'బేబీ జాన్' అవకాశం వచ్చిందని కీర్తి సమంతకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళంలో సమంత నటించిన పాత్రను హిందీలో నటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు కీర్తి.బేబీ జాన్ కథ:తన కుమార్తె ఖుషీతో కలిసి కేరళలో ఓ మారుమూల గ్రామంలో జీవిస్తుంటాడు జాన్ (వరుణ్). బేకరీ నడపుతూ సంతోషంగా బతుకుతుంటారు. ఖుషీ టీచర్ తారతో జాన్‌కు స్నేహం ఏర్పడుతుంది.

# బుచ్చిబాబుకు అంత నమ్మకం ఏంటో..



గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు కాంబినేషన్‌లో ఆర్‌సీ 16 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! జాన్వీ కపూర్ హీరోయిన్. తాజాగా నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'బాపు' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బుచ్చిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ సినిమాపై ఆయన ఆసక్తికర కామెంట్ చేశారు. "మా నాన్న చాలా కష్టపడి మమ్మల్ని పెంచారు. ఆయన మా నుంచి భౌతికంగా దూరమై ఏడాది అవుతోంది. 'ఉప్పెన' సినిమా విడుదల సమయంలో ఆయన చేసిన పని ఇంకా గుర్తుంది. థియేటర్ గేట్ బయట నిలబడి 'సినిమా బాగుందా' అని వచ్చిన వారందరినీ అడిగేవారట. ఆయన సినిమా కూడా చూడకుండా థియేటర్‌కు వచ్చిన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నేను ప్రస్తుతం తీస్తున్న రామ్‌చరణ్ సినిమా బాగుందా అని ఎవరినీ అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది కచ్చితంగా హిట్ అవుతుంది" అని చెప్పారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోను ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇటీవల శంకర్ దర్శకత్వంలో చరణ్ హీరోగా వచ్చిన భారీ చిత్రం గేమ్ ఛేంజర్ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అభిమానులు ఆరర్‌సీ 16పై అంచనాలె పెంచుకున్నారు. 'బాపు' ఈవెంట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ..

"తెలుగు ఆడియన్స్ చాలా మంచివాళ్లు. సినిమా బడ్జెట్‌ను చూడరు. కథ బాగుంటే కచ్చితంగా హిట్ చేస్తారు. ఈ సినిమా కూడా హిట్ కావాలని కోరుకుంటున్నాను. నేను తండ్రి అయిన తర్వాత ఆ గొప్పతనం తెలిసి వచ్చింది" అని అన్నారు.


# యాంకర్‌తో రాజమౌళి లవ్‌స్టోరీ.. సీన్ మామూలుగా లేదు

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి..ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో



రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం.1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే!


# శేఖర్ కమ్ముల తీర్చిదిద్దిన 'లీడర్' రానా




కొత్తవారిని పరిచయం చేయడంలో మొదటి నుంచీ దర్శకుడు శేఖర్ కమ్ముల తనదైన బాణీ పలికిస్తూ వస్తున్నారు. పదిహేనేళ్ళ క్రితం 'లీడర్' లోనూ రానా దగ్గుబాటి హీరోగా పరిచయం చేశారు శేఖర్ కమ్ముల ఆ సినిమా తరువాత నటునిగా ఒక్కో మెట్టూ ఎక్కుతూ రానా 'భళ్ళాల దేవుడి'గా జనం మదిలో నిలిచారు. యావద్భారతాన్నీ తన నటనతో ఆకట్టుకుంటూ మరికొన్ని సినిమాల్లోనూ రానా అలరించారు. అందుకు పునాది వేసిన చిత్రంగా 'లీడర్' నిలచిపోయింది. 2010 ఫిబ్రవరి 19న జనం ముందు నిలచిన 'లీడర్' మంచి ఆదరణ చూరగొంది. ప్రపంచ రికార్డు నెలకొల్పిన 'సురేశ్ ప్రొడక్షన్స్' సంస్థ వారసుడైన రానాను హీరోగా పరిచయం చేసింది మరో ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'ఏవీయమ్ ప్రొడక్షన్స్' కావడం విశేషం! ఇంకో విశేషమేంటంటే, 'లీడర్' చిత్రాన్ని పంపిణీ చేసింది మరో ప్రముఖ సంస్థ 'గీతా ఆర్ట్స్' పంపణీ చేయడం మరింత విశేషం!శేఖర్ కమ్ముల తెరకెక్కించే కథల్లో హృదయాలను హత్తుకొనే సన్నివేశాలు తప్పనిసరిగా ఉంటాయి. 'లీడర్'లోనూ అదే పంథాలో సాగారు శేఖర్. ముఖ్యమంత్రి అయిన తండ్రి మరణించగానే విదేశాల నుండి వచ్చిన హీరో, తరువాత పరిస్థితులను పసిగట్టి తానే ముఖ్యమంత్రి అవుతాడు. ఆ పదవికోసం హీరో దాయాది సోదరుడు కూడా ప్రయత్నిస్తూ ఉంటాడు. ముఖ్యమంత్రిగా తన పదవి నిలుపుకోవడం కోసం అడ్డదారులు తొక్కవలసి వస్తుంది. ఆ విషయాన్ని తన కన్నతల్లికి చెబుతాడు హీరో. తన కొడుకు ఓ 'లీడర్' కావాలని కోరుకున్నాను కానీ, ఓ 'పొలిటీషియన్' కాకూడదని చెబుతుందామె. తల్లి మరణంతో పరివర్తన చెందిన హీరో నిజాయితీగా ఎన్నికల్లో నించుని జనం మదిని గెలుస్తాడు - ఇదీ 'లీడర్' కథ! శేఖర్ ఈ కథను పలు సెన్సిటివ్ సీన్స్ తో రక్తి కట్టించారు.

# 'అఖండ2' బాలయ్య పారితోషికం.. మరీ ఇంత దారుణమా?

నందమూరి నటసింహం బాలకృష్ణ అగ్ర కథానాయకులైన చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ కన్నా అత్యధిక విజయాలు సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. మొన్నటివరకు చిరంజీవి అగ్ర భాగాన నిలబడగా, ఇప్పుడు బాలయ్య ప్రథమస్థానంలో నిలబడ్డారు. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకూ మహారాజ్ సినిమాలతో వరుసగా రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి రికార్డును నెలకొల్పాడు. త్వరలోనే మరో రెండు విజయాలను తన ఖాతాలో వేసుకొని అత్యంత అరుదైన డబుల్ హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బాలయ్య ఉన్నారు. అందుకనుగుణంగా కథలను, దర్శకులను ఎంపిక చేసుకుంటున్నారు.రెండో కూతురు జోక్యంతో మారిన బాలయ్య జాతకంవాస్తవానికి బాలయ్య కరోనాకు ముందు వరుసగా ఫ్లాప్స్ రావడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. తర్వాత బాలయ్య రెండో కూతురు తేజస్విని జోక్యం చేసుకొని ఎటువంటి కథలు, ఏ తరహా దర్శకులను ఎంపిక చేసుకోవాలనే నిర్ణయాలను ఆమె కూడా ఇస్తున్నారు. దీంతో బాలయ్య జాతకం మారిపోయిందని చెప్పొచ్చు. తాజాగా మరోసారి బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ2 లో నటిస్తున్నారు. దీన్ని పాన్ ఇండియా సినిమాగా విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా షూటింగ్ సెట్ లో బాలయ్య ఫొటో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అఖండ హిందీ వెర్షన్ కు యూట్యూబ్ లో వచ్చిన ఆదరణను బట్టి మరింత శక్తివంతంగా బోయపాటి అఘోరా పాత్రను తీర్చిదిద్దారు.ఈ సినిమా కోసం బాలకృష్ణ రూ.35 కోట్ల పారితోషికాన్ని అందుకుంటున్నారు. పారితోషికం విషయంలో నిర్మాతలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే బాలయ్య దాన్ని గురించి పెద్దగా ఆలోచించేవారు కాదు. అయితే వీరసింహారెడ్డి నిర్మించి మైత్రీ మూవీస్, భగవంత్ కేసరి నిర్మించి సన్ షైన్, డాకూ మహారాజ్ నిర్మించిన సితార నాగవంశీ బాలయ్య అడగకుండానే పారితోషికాన్ని పెంచి ఇచ్చారు. ఇప్పుడు అఖండ2కు కూడా నిర్మాతలే రూ.35 కోట్లు ఇస్తుండటంతో వాటిల్లో నుంచే డబ్బు ఖర్చు చేసి సంగీత దర్శకుడు తమన్ కు ఖరీదైన కారును బాలయ్య బహుమతిగా ఇచ్చారు.



# తండేల్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్..?..ఇంత త్వరగానా..!



టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య, డ్యాన్సింగ్ క్వీన్ సాయి పల్లవి లీడ్ రోల్?లో తెరకెక్కిన చిత్రం తండేల్. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి తెరకెక్కించిన ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయింది. రూ. 100కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. చైతా కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. మంచి లవ్ అండ్ ఎమోషన్స్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన ఈ సినిమా ఆడియన్స్ కి బాగానే కనెక్ట్ అయింది. ముఖ్యంగా ఈ సినిమాలో లవ్ ట్రాక్ సాంగ్స్ ఆకట్టుకున్నాయి. చైతూ, సాయి పల్లవి నటన అందరినీ ఆకట్టుకుంది.అయితే తండేల్ మూవీ ఓటిటి రిలీజ్ డేట్ పై సోషల్ మీడియాలో పెద్ద ప్రచారమే నడుస్తోంది. ఈ సినిమా ఓటిటి రైట్స్ ప్రముఖ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది. ఇందుకోసం దాదాపుగా రూ.30 కోట్లు పైగా మేకర్స్ కి చెల్లించినట్లు సమాచారం. అయితే తండేల్ మూవీ మార్చి7న ఓటిటిలోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నటరత్న నటసమ్రాట్ తో విశ్వనాథ్

మహానటులు నటరత్న యన్.టి.రామారావు నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు ఇద్దరితోనూ కళాతపస్వి కె.విశ్వనాథ్ కు విడదీయరాని అనుబంధం ఉంది. తాను బి.యస్సీ, పూర్తి చేసి రాగానే విజయా-వాహినీ సంస్థలో ప్రముఖ సౌండ్ ఇంజనీర్ ఎ.కృష్ణన్ వద్ద అసిస్టెంట్ రికార్డిస్ట్ గా చేరారు విశ్వనాథ్. అలా యన్టీఆర్ హీరోగా నటించిన తొలి చిత్రం 'షావుకారు'కు పనిచేశారు విశ్వనాథ్. ఆ చిత్రానికి పి.వి.కోటేశ్వరరావు అనే రికార్డిస్ట్ ఉండేవారు. అలాగే 'షావుకారు' చిత్రంలో కీలక పాత్ర పోషించిన వి. శివరామ్ కూడా రికార్డిస్ట్ గా చేసేవారు. వారి వద్ద అసిస్టెంట్ గా విశ్వనాథ్ తన సినీజీవితం ఆరంభించారు. విజయా సంస్థ నిర్మించిన అనేక చిత్రాలకు సౌండ్ విభాగంలో



పనిచేశారు విశ్వనాథ్. అంతేకాదు, ఆయన తండ్రి కాశీనాథుని సుబ్రహ్మణ్యం విజయ సంస్థ ప్రతినిధిగా వారు నిర్మించే చిత్రాల షూటింగ్ వ్యవహారాలు, పంపిణీ చేసే సినిమాల విడుదల చూసుకొనేవారు. అలా విజయా సంస్థలో ఉండగానే యన్టీఆర్ తో కె.విశ్వనాథ్ కు మంచి అనుబంధం ఏర్పడింది. యన్టీఆర్ కూడా 'మా పంతులుగారబ్బాయి' అంటూ విశ్వనాథ్ ను ఎంతో గౌరవించేవారు.సౌండ్ ఇంజనీర్ గా పనిచేసిన తరువాత విశ్వనాథ్ ఎడిటింగ్ లోనూ కాస్త పరిజ్ఞానం పెంచుకున్నారు. దాంతో ఎడిటర్-డైరెక్టర్ అయిన ఆదుర్తి సుబ్బారావు బాగా నచ్చారు. ఆదుర్తి తెరకెక్కించిన "చదువుకున్న అమ్మాయిలు, మూగమనసులు" వంటి చిత్రాలకు అసోసియేట్ గా పనిచేశారు. ఆ సినిమాల సమయంలోనే 'అన్నపూర్ణ' సంస్థాధినేత దుక్కిపాటి మధుసూదనరావు దగ్గరయ్యారు విశ్వనాథ్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861